# సమస్యల సత్వర పరిష్కారానికి సహకరించాలి


వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 06, మే 2025 16 పేజీలు







- సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

8వ పేజీలో

## ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించండి



9వ పేజీలో

బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే













# భూ భారతి కరుణించేనా...?

- నూతన రెవెన్యూ చట్టంపై గిరిజనేతరుల్లో ఆశలు
- ఏజెన్సీ చట్టాల నడుమ అందని దాక్షలా రైతుల సాగుదారులకు భూ హక్కులు
- రెవెన్యూ సదస్సుల్లోనూ భరోసా కరువు
- గిరిజన ప్రాంతాల్లో మళ్లీ భూ వివాదాల ముప్పు..పొంచి ఉందా...!

బయ్యారం, ప్రభాతవార్త

ఐదు దశాబ్దాలుగా ఏజెన్సీ ప్రాంతాల్లో భూ వివాదాలతో సతమతమవుతున్న, గిరిజన, గిరిజనేతర రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టం ఊరటనిస్తుందా? 1/70 చట్టం మూలంగా గిరిజనగిరిజనేతరుల్లో తలెత్తిన భూ వివాదాలకు నూతన చట్టం






# భూ భారతి కరుణించేనా...?

మొదటిపేజీ తరువాయి

ముగింపు పలుకుతుందా..? గిరిజన చట్టాల మూలంగా తలెత్తివ వివాదాలు స్థానిక సర్దుబాట్లు ఒప్పందాలతో సద్దుమణిగి సాఫీగా సాగుతున్న గిరిజనేతరుల సాగుకు భూభారతి మూలంగా కడగండ్లు ఎదురవుతాయా? మరోమారు గిరిజన గిరిజనేతరుల నడుమ భూ వివాదాలు తలెత్తే ప్రమాదాలు పొంచి ఉన్నాయా..?

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూ భారతి చట్టం గతంలో తలెత్తిన భూ వివాదాలకు ధర్మణలకు ధరణి మూలంగా ఉత్పన్నమైన సమస్యలకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా అమలు చేసేందుకు శరవేగంగా చర్యలు చేపడుతోంది. ఇప్పటికే నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు జరిపి స్థానిక భూ సమస్యలపై రైతుల నుంచి అర్జీలు స్వీకరించింది. జూన్2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతిని అమలు చేయాలన్న పట్టుదలతో అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తూ భూ భారతీ ద్వారా కలిగే ప్రయోజనాలు హాజరైన రైతులకు వివ రిస్తున్నారు. ప్రధానంగా అధికారుల్లో జవాబుదారితనం భూ సమస్యల పరి ష్కారాల అధికారాల వికేంద్రీకరణ, పారదర్శకతతో పాటు ప్రభుత్వ భూముల పరిరక్షణ లక్ష్యంగా భూ భారతి అమలుకు ప్రభుత్వం పూనుకుంది. దీని ద్వారా రైతులకు రక్షణ లభిస్తుంది.

భూ సంబంధ సమస్యలు సత్వరం పరిష్కరించబడుతాయని భూములపై రైతులకు హక్కులు రికార్డుల్లో నమోదవు తాయని మంత్రులు కలెక్టర్లు, అధికారులు రెవెన్యూ సదస్సుల్లో వివరిస్తున్నారు.

### ప్రయోజనాలు అనేకం

భూ భారతి ద్వారా ప్రభుత్వం చెబుతున్నట్లు రైతులు ఎదుర్కొంటున్న అనేక భూ సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయన్న ఆశలు రైతుల్లో చిగురిస్తున్నాయి. పెండింగ్ సాదా బైనామాల క్రమబద్ధీకరణతో పాటు కాలపరిమితితో కూడిన పరిష్కారాలు చూపేరీతిలో భూ భారతి రూపుదిద్దుకుంది. అంతే గాక అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూముల కబ్జాలపై అక్రమ నమోదులపై చర్యలు తీసుకునే అవకాశాలు కల్పించారు. సాగుభూములతో పాటు ఇళ్ల స్థలాలు, నివాస గృహాలపై కూడా సంపూర్ణ హక్కులు యజమానులకు కల్పించే విధంగా, అసైన్డ్ భూముల, ఇతర భూమి పోజీషన్లో ఉన్న సాగుదారులకు, పట్టాలు యథాతథంగా కొనసాగించాలని, పోజీషన్ లో ఒకరు, రెవిన్యూ రికార్డులలో మరొకరు ఉన్న వారిని తొలగించాలని పలువురు కోరుతున్నారు.

### భూ భారతిపైనే భారం..

ప్రభుత్వం అమలులోకి తెచ్చిన భూ భారతి చట్టం ద్వారా ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందా లేదా అన్న ఉత్కంఠ నెలకొంది. ప్రధానంగా గిరిజనేతరుల భూ సమస్యలు జఠిలంగా ఉండటంతో రెవెన్యూ సదస్సుల్లో గిరిజనేతరుల ప్రశ్నలకు అధికారులు సైతం సరైన సమాధానం ఇవ్వకపోవడం గమనార్హం. మానవీయ కోణంలో ఏజెన్సీ ప్రాంతాల భూ సమస్యలు పరిష్కరించుకోవాల్సి ఉందని జిల్లాస్థాయి ఉన్నతా ధికారులు పేర్కొంటున్నారు. తాజాగా అమలు చేస్తున్న భూ భారతి కారణంగా గతంలో వివాదాల్లో కూరుకుపోయిన భూములు, సాదాబైనామాల ద్వారా అనుభవిస్తున్న భూములు స్థానిక సర్దుబాట్లు, ఒప్పందాలతో సాగులో ఉన్న రైతుల భూములు, క్రయవిక్రయాల అంశాలు మరో పర్యాయం ఏజెన్సీ మండలల్లో ఘర్షణలకు వివాదాలకు దారి తీస్తాయన్న ఆందోళన సైతం రైతుల్లో వ్యక్తమవుతోంది.

తాత ముత్తాతల కాలంలో జరిగిన క్రయవిక్రయాలు సైతం ఎలాంటి వివాదాలకు దారితీస్తాయోనన్న ఆందోళన గిరిజనేతరుల్లో వ్యక్తమవు తుంది. ఎల్టీ ఆర్ నోటీసులతో ట్రైబల్ కోర్టుల్లో కూరుకుపోయిన వివాదాల భూములు తమకు భూములు ఎలా సంక్రమించాయో ఆధారాలు చూపితేనే రిజిస్ట్రేషన్లకు, మ్యుటేషన్లకు అవకాశం ఉండటంతో, గిరిజన చట్టాల చట్రంలో భూభారతి ఎలాంటి పరిష్కారం చూపుతుందోనన్న ఉత్కంఠ ఏజెన్సీ ప్రాంతాల్లో నెలకొంది. గిరిజనగిరిజనేతరుల భూ సమస్యలకు మానవీయ కోణంలో భూ భారతి ద్వారా ఎలాంటి పరిష్కారాలు చూపుతారోనన్న ఊహాగా నాలు జోరందుకున్నాయి. ఐదు దశాబ్దాలుగా వివాదాల సుడిగుండంలో కొట్టు మిట్టాడుతున్నా, ఏజెన్సీ ప్రాంతాల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఏజెన్సీ ప్రాంతాల రైతులు వేడుకుంటున్నారు.

అవసరాలకు అమ్ముకొని పోయిన పట్టేదారు పేరు మీదనే భూములు ఉన్నాయి. సాగులో మరొకరు ఉన్నారు. ఎన్నటికి ఈ సమస్య ఏజెన్సీ చట్టాలతో నలిగిపోతున్న పాలకులకు ప్రభుత్వాలకు చీమైనా కుట్టినట్టు లేదు. భూభారతిలోనైనా పది సంవత్స రాల నుండి ఇటువంటి భూ సమస్యలు లేని భూములకు భూభారతిలో అవకాశం కల్పించి ఆదుకోవాలని గిరిజనేతర ఏజెన్సీ రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ, ఇన్నేళ్లుగా సమస్య వలయంలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతున్నారు. ఇది ఒక్కరిద్దరి రైతుల సమస్య కానేకాదు రాష్ట్రంలో గోదావరి పరివాహక ప్రాంతంలోని ఏటూరు నాగారం నుండి భద్రాచలం చర్ల వరకు ఇదే సమస్యతో లక్షల మంది రైతులు ఆవేదనలో ఉన్నారు.

# రైతులు నేల తల్లిని కాపాడండి

పెద్దపల్లి ఎమ్మెల్యే

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



రైతులు తాము వేసిన పంటలకు మోతాదులో రసాయనిక ఎరువులు వాడి నేలతల్లిని కాపాడాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు అన్నారు మండలం లోని గంగారం గ్రామపంచాయతీ పరిధి ఉషన్నపల్లి గ్రామంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకున్న రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తల బృందం చే పెద్దపల్లి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాయం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ..మన ప్రజా ప్రభుత్వంలో రైతును రాజు చేయడమే లక్ష్యంగా అన్నదాతలకు అవగాహన కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి కి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు రైతుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తలు చెప్పే అవగాహన అంశాలు విషయాలు తప్పకుండా పాటించా లన్నారు రైతులు ఎడ్లను, ఆవులను, బర్రెలను సాదుకోవాలని వ్యవసాయ రంగాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని రైతుల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు11ఏళ్ల కాలం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, 10 ఏళ్ల రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ రైతులకు ఏం చేశారని ప్రశ్నించారు. రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేకనే ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. నాలుగున్నర ఎకరాల వరకు ఎకరాకు రూ. 6 వేల చొప్పున రైతు భరోసా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త శ్రీధర్ జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి మండల వ్యవసాయ అధికారి నాగార్జున మండల మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మాజీ మండల అధ్యక్షుడు గోపగాని సారయ్య గౌడ్ స్థానిక మాజీ సర్పంచులు ఈద సత్యనారాయణరెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజు వీణ న సదయ్య గ్రామ అధ్యక్షుడు ముస్కు మధు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు..

# జాతీయ స్థాయి అవార్డును అందుకున్న కృష్ణవేణి హైస్కూల్

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనిలోని కృష్ణవేణి హైస్కూల్ జాతీయ స్థాయి అవార్డును అందుకుంది. 2025 విద్యా సంవత్సరానికి గాను లీడ్ ఎక్సలెన్స్ వారు జాతీయ స్థాయి లీడ్ శిక్ష అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శనివారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని లే మెరెడియన్ బాంకెట్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని 8500లకు పైగా పాఠశాలలు పాల్గొన్నారు. మారుతున్న కాలానికి విద్యా విధానంలో చోటు చేసుకునే మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటికి అనుకూలంగా కృషి, ప్రోత్సాహకాన్ని అందిస్తున్నందుకు కృష్ణవేణి హైస్కూల్‌కు నేషనల్ లీడ్ శిక్ష అవార్డును ప్రకటించారు. ఈ సందర్భంగా లీడ్ ఎక్సలెన్స్ ఫౌండర్, సిఇఒ సుమతి కృష్ణవేణి డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డికి జాతీయ స్థాయి లీడ్ శిక్ష అవార్డును అందజేశారు. ఈ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందనని ఈ సందర్భంగా డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కృష్ణవేణి



హైస్కూల్ ఈ అవార్డు అందుకోవడం పట్ల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# కలెక్టరేట్‌లో ప్రజావాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



వేసవికాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని ఎస్సై శ్రావణ్ కుమార్ అన్నారు. పట్టణంలోని స్థానిక పరిణిత వాటర్ ప్లాంటు యజమాని నారగోని శ్రీనివాస్ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఎస్సై శ్రావణ్ కుమార్ ప్రారంభించారు. సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ ప్రాంతంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడాన్ని శ్రీనివాస్ ను ఎస్సై శ్రావణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో బైరగోని ప్రభాకర్, మేడి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి ఆర్జీ 1లో త్వరలో జాబ్ మేళా

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని, పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు సింగరేణి ఆర్జీ 1లో త్వరలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జీఎం డి.లలిత్ కుమార్ తెలిపారు. పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహించేందుకు జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉన్నతాధికారులతో జీఎం సోమవారం సమీక్ష నిర్వహించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా తల పెట్టనున్న జాబ్ మేళా కార్యక్రమానికి సంబంధించిన పనుల పురోగతి, చేపట్టాల్సిన ప్రణాళికల గురించి చర్చించారు. జాబ్ మేళాకు సంబంధించి హైదరాబాద్‌కు చెందిన 80 నుంచి 100 ప్రైవేట్ కంపెనీలు పాల్గొంటాయని, ఈ కంపెనీలలో వివిధ రకాల ఉద్యోగ అవకాశాలకు సంబంధించి కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. కంపెనీలలో పని చేసేందుకు ఆసక్తి, అర్హత కలిగిన నిరుద్యోగ యువతను ఎంపిక చేసి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు త్వరలో ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేసి వారికి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళా నిర్వహణకు సంబంధించి అన్ని రకాల వసతులు, ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇతర వివరాలకు 9491144252 నెంబరుకు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం గోపాల్ సింగ్, డిజీఎం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులు ఆంజనేయులు, ఆంజనేయ ప్రసాద్, వరలక్ష్మి, లక్ష్మి, రాజం, ధనలక్ష్మి, బాయి, రాజేష్ కుమార్, అశోక్ రావు, శ్రావణ్ కుమార్ తదితరులున్నారు.

# డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం కొరకు అనాధ, నిరుపేద బాలికలు దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఈ నెల 20లోపు అర్హత పరీక్ష లేకుండా దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థలో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం కొరకు అనాధ, నిరుపేద బాలికలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణు గోపాల్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల బాలికలు కుల, ఆదాయ (అనాథ బాలికలకు అవసరం లేదు), మరణ ధృవీకరణ పత్రములు (అనాథ బాలికలకు మాత్రమే) బోనా ఫైడ్ స్టడీ సర్టిఫికేట్, రెండు పాస్ పోర్ట్ సైజు ఫొటోలతో దరఖాస్తు ఫారంనకు సంబంధిత ధృవపత్రాలను జతచేసి పెద్దపల్లి పట్టణంలోని బాల రక్షా భవన్ కార్యాలయంలో మే 20వ తేదిలోగా దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 9032427241 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## చిందుజాతి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న

# రాష్ట్ర అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు

**30 సంవత్సరాల పోరాట ఫలితమే ఎస్సీల వర్గీకరణ అమలు**

**కేంద్ర ప్రభుత్వానికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కీ మంద కృష్ణ మాదిగ సుప్రీం కోర్టుకు కృతజ్ఞతలు**

**ఉద్యమ సమయంలో నిర్బంధాలు పోలీస్ కేసులు అవమానాలు**

**అవార్డులు సన్మానాలు**

**అనేక సామాజిక కార్యక్రమాల్లో తనవంతు కృషి**



*ములుగు, మే 5, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపురం మండలం లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన నిరుపేద కళాకార కుటుంబంలో రాజ లింగయ్య సుశీలకు 1976లో గడ్డం వెంకటేశ్వర్లు జన్మించాడు. తాను పుట్టింది నిరుపేద దళిత కుటుంబంలో అయినప్పటికీ ఆర్థిక పరిస్థితి అవకాశాలు తక్కువగా ఉన్న పట్టుదలతో ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తూ పలువురికి ఆదర్శప్రాయుడిగా నిలుస్తున్నాడు. నిరుపేదల అభ్యున్నతికి పాటుపడుతున్నాడు. ఎక్కడ ఏ చిన్న సామాజిక కార్యక్రమం జరిగిన తానున్నానని అంటూ తన వంతు సహకారాన్ని అందిస్తాడు. నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో ఎన్నో హెచ్చుతగ్గులను చవిచూశాడు. చదువుకునే రోజుల్లో ఉన్న కులం సర్టిఫికెట్ సమస్య వెంకటేశ్వర్లను ఉద్యమం వైపు నడిపించింది. చిందు హక్కుల కోసం పోరాటం సామాజికంగా విద్యా పరంగా ఉద్యోగ పరంగా ఆర్థిక రాజకీయ సంక్షేమ రంగాల్లో అత్యంత వెనుకబడి దుర్భర జీవితాలను అనుభవిస్తున్న చిందు జాతి ప్రజల ఆత్మగౌరవం కోసం హక్కుల కోసం రాజ్యాధికారం కోసం ఆర్థిక స్వాతంత్రం కోసం 1996లో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్పలో ములుగు డివిజన్ కళాకారుల సమావేశాన్ని ఏర్పాటు చేసి చిందుల జెండాను మొదటిసారిగా ఎగరవేయడం జరిగింది. 1998లో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న చిందు కళాకారులను ఏకం చేసి మొదటిసారి జిల్లా కమిటీని గడ్డం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం జాతి హక్కులను సాధించడంలో ఎంతో కీలకంగా మారింది ఈ కమిటీ ఆధ్వర్యంలోనే 160 మంది కళాకారులకు వరంగల్ జిల్లా కేంద్రంలో ఇండ్ల పట్టాలను ఇప్పించడం జరిగింది. లక్ష్మిదేవిపేట కళాకారులకు 25 ఇండ్లను సబ్ కలెక్టర్ ద్వారా ఇప్పించడం జరిగింది. ప్రోగ్రాంలను ఇప్పించి ఉపాధి కల్పించారు. వెంకటేశ్వర్లు కృషి అభినందనీయం కుల ధ్రువీకరణ సమస్య పై ఉద్యమం వెంకటేశ్వర్లు చదువుకునే రోజుల్లో ఎదుర్కొన్న కుల దృవీకరణ సమస్య తాను ఒక్కంది కాదు జాతిది అని భావించి ఉద్యమాన్ని ప్రారంభించడం జరిగింది. 2000 సంవత్సరంలో ములుగు వచ్చిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కడియం శ్రీహరి, హోం శాఖ మంత్రి దేవేందర్ గౌడ్ చిన్న నీటిపారుదల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు 150 మంది కళాకారులతో ర్యాలీ నిర్వహించి మాకు ఎమ్మార్వో ద్వారా కుల ధ్రువీకరణ పత్రము ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మాకు ఆర్డీవోల ద్వారా కులం సర్టిఫికేట్ ఇవ్వడం మూలంగా ఆర్థిక భారం సమయం వృధా విద్య ఉద్యోగ పింఛన్లు మొదలగు వాటిలో ప్రయోజనం పొందలేకపోవుచున్నామని తన జాతి ఆవేదనను మంత్రుల ముందు విన్నవించడం జరిగింది. 2001 సంవత్సరంలో చిందు హక్కుల పోరాట సమితి ఆవిర్భావం గజవెల్లి గణపతి నాయకత్వంలో చిందు హక్కుల పోరాట సమితి ఆవిర్భావం జరిగింది. చిందు ప్రజల ఆత్మగౌరవం హక్కుల సాధన ఐక్యత ఒక బలమైన ఉద్యమ నిర్మాణం దిశగా జాతి ప్రజల ఆకాంక్ష మేరకు చిందుహక్కుల పోరాట సమితి సిద్ధాంతాలకు నియమ నిబంధనలకు కట్టుబడి క్రమశిక్షణ కలిగిన అవినీతి లేని నాయకునిగా జాతి ప్రజలపై అవగాహన ఉన్న వ్యక్తిగా సామాజిక న్యాయ సూత్రానికి అనుకూలంగా గడ్డం వెంకటేశ్వర్లు గారు 27 సంవత్సరాలుగా వివిధ హోదాలో పనిచేస్తున్నారు. ఎస్సీల వర్గీకరణ ఉద్యమంలో చిందు హక్కుల పోరాట సమితి భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను 59 కులాలకున్యాయ బద్ధంగా ఏ బి సి డి గా వర్గీకరణ చేయాలని మంద కృష్ణ మాదిగ పోరాట మొదలుపెట్టారు. వారికీ మద్దతుగా చిందు హక్కుల పోరాట సమితి ఎన్నో రకాల పోరాటాలు ఉద్యమాలు సభలు సమావేశాలు ధర్నాలు రాస్తారోకలు రైలు రోకోలు పాదయాత్రలు సైకిల్ యాత్రలు రథయాత్రలు ఎన్నో రూపాల్లో ప్రభుత్వానికి నిరసనలు తెలియజేయడం జరిగింది. ఒకవైపు ఆర్థిక ఇబ్బందులు అనారోగ్య ఇబ్బందులు జైలు జీవితాలు దాడులు ప్రతి దాడులు అనేక విమర్శలు అవమానాలు ఐక్యతను దెబ్బతీయాలనే కుట్రలు పోలీస్ అరెస్టులు జైలు జీవితాలు నిర్బంధాలు వీటన్నింటిని ఉద్యమ సమయంలో అగ్ర నాయకత్వం అనుభవించారు. కుల ధ్రువీకరణ పత్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష జాతీయ రాష్ట్ర నాయకులు చేయడం జరిగింది. . అప్పటి ఉపముఖ్యమంత్రి కోనేటి రంగారావు వచ్చి నేను ముఖ్యమంత్రి దృష్టికి మీ సమస్యను తీసుకువెళ్లి పరిష్కరిస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీ మేరకు మంద కృష్ణ మాదిగ సహాయ సహకారంతో చిందు కులస్తులకు ఇకనుండి ఎమ్మార్వోల ద్వారా కుల ధ్రువీకరణ పత్రము ఇచ్చుటకు గాను జీవో నంబర్ 84 ఉత్తర్వులను 2008లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేతులమీదుగా గజవెల్లి గణపతి గడ్డం వెంకటేశ్వర్లు, పిల్లిట్ల శ్రీనివాస్ మరియు ఇతర రాష్ట్ర నాయకులు జీవో కాపీని అందుకున్నారు. చిందుహక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో దానికి అనుబంధంగా చిందు యక్షగాన వృత్తి కళాకారుల రాష్ట్ర కమిటీని ఎంపిక చేయటం జరగింది. దీని ఆధ్వర్యంలో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ ద్వారతెలంగాణ రాష్ట్రంలోని చిందు కళాకారులకు ప్రోగ్రాం లను ఇప్పించి ఆర్థిక ఉపాధి కల్పించాము ములుగు భూపాలపల్లి జిల్లాల్లో చిందు సప్తహం నిర్వహించడం జరిగింది. ఎస్సీ 59 కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరణ చేస్తూ ఉత్తర్వుల జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం చిందు హక్కుల పోరాట సమితి 27 సంవత్సరాలుగా సుదీర్ఘమైన పోరాటం నేపథ్యంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో ఎస్సీలను మూడు గ్రూపులుగా విభజిస్తూ గ్రూప్ ఒకటిలో 15 కులాలకు ఒక్క శాతం రిజర్వేషన్ గ్రూపు రెండు లో 18 కులాలకు 9 శాతం రిజర్వేషన్ మూడవ గ్రూపులో 26 కులాలకు ఐదు శాతం రిజర్వేషన్లను కల్పించడం జరిగింది. రెండవ గ్రూపులో చిందు సామాజిక వర్గాన్ని చేర్చడం జరిగింది అధిక రిజర్వేషన్ శాతం ఉండటంవల్ల చిందుజాతికి మేలు జరుగుతుంది అని చిందు హక్కుల పోరాట సమితి భావిస్తుంది. చిందు హక్కుల పోరాట సమితి ఉద్యమం కొనసాగుతూనే ఉంటుంది ఎస్సీ వర్గీకరణ జరగటం మూలంగా చిందుజాతికి కొంత మేలు జరుగుతుందే తప్ప వందకు వందశాతం జాతి బలోపేతం అయింది అని భావించడం లేదు. చిందుహక్కుల పోరాట సమితి ఉద్యమం కొనసాగుతూనే ఉంటుంది. వచ్చిన రిజర్వేషన్లను అమలు జరిగే తీరు పరిశీలిస్తూ ఉంటుంది ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ ఉప కులాల కమిషన్ ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పిస్తూ 100 కోట్ల రూపాయలను కేటాయించాలి ఎస్సీ ఎస్టీ ఉపప్రణాళికను బలోపేతం చేసి 1000 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయాలి కళాకారుల అకాడమీ ఏర్పాటు చేసి చిందుకళాకారులను మరియు ఇతర కళాకారులను ఆదుకోవాలి ఎస్సీ గురుకుల పాఠశాలలను కళాశాలలను అభివృద్ధిపరిచి ఎస్సీ ఉప కులాల పిల్లలకు ప్రాధాన్యత కల్పించాలి అన్ని రాజకీయ పార్టీలు చిందు కులస్తులకు రాజకీయ అవకాశాలను కల్పించాలి పై అంశాల ను సాధించడం కోసం చిందు ప్రజల ఐక్యత సహాయ సహకారంతో చిందు హక్కుల పోరాట సమితి ముందుకు సాగుతు పోరాటం చేస్తుంది. రాష్ట్ర జాతీయ స్థాయి లో వెంకటేశ్వర్లు ఎన్నో అవార్డులు సన్మానాలు పొందినారు. చిందు హక్కుల పోరాట రాష్ట్ర , జాతీయ కమిటీల తరుపున కృతజ్ఞతలు ఎస్సీల వర్గీకరణకు సహాయ సహకారాలు అందించిన భారత ప్రభుత్వానికి సుప్రీంకోర్టుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమిటీ చైర్మన్ సభ్యులకు కమిషన్ చైర్మన్ షమిమ్ అక్తర్ మందకృష్ణ మాదిగ గార్లకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించి ఆశీస్సులు ఇచ్చిన చిందు ప్రజలందరికీ చిందు హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ పక్షాన గడ్డం వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. గొప్ప సామజిక ఉద్యమ నేతలే నాకు ఆదర్శం.. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అమెరికా అధ్యక్షులు అబ్రాహ్మాలింకన్ , భారక్ ఒబామా. దక్షణాఫ్రికా అధ్యక్షులు నెల్సన్ మండేలా, వివేకానంద, కారల్ మర్క్స్ ఏ పి జే అబ్దుల్ కలాం నాకు ఆదర్శంఅంబేద్కర్ సంఘము నాయకులు బొమ్మల్ల కట్టయ్య , జే బి రాజు సామజిక ఉద్యమ కారులు గద్దర్ , ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ కోదండరాము, మంద కృష్ణమాదిగ గార్లతో వివిధ సందర్భంల్లో కలసి పనిచేసినాననీ వెంకటేశ్వర్లు తెలిపారు.




## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చల్ల శ్రీపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*నెక్కొండ, మే 5, ప్రభాతవార్త*



పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల శ్రీపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు రావుల మహిపాల్‌రెడ్డి, బొమ్మరబోయిన రమేష్, రావుల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, కుసుమ చెన్నకేశవులు, చల్లా పాపిరెడ్డి, మేరుగు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతు ఆత్మహత్య కుటుంబానికి చేయూత

*కాటారం, మే 5, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని కొత్తపల్లి తండాకు చెందిన అజ్మీరా జయపాల్(35) అనే కౌలు రైతు వ్యవసాయ అప్పుల బాధతో జూన్ 4, 2022వ సంవత్సరంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేపుకున్నాడు. కాగా అట్టి కుటుంబాన్ని రైతు స్వరాజ్య వేదిక జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ కర్ణాటకపు సమ్మయ్య, కో-కన్వీర్ చల్లగురుగుల సంజీవ్‌లు పరామర్శించి వారి కుటుంబ పరిస్థితులు ఆగమ్మగోచరంగా ఉండడంతో రూరల్ డెవలప్మెంట్ సర్వీస్ సోసైటీ వారికి తెలియజేసినట్లు తెలిపారు. అట్టి కుటుంబనికి రూరల్ డెవలప్‌మెంట్ సర్వీస్ సోసైటీ వారు రూ.40వేల ఆర్థిక సహయం చేసి, ఆ కుటుంబానికి రెండు గేదెలను కొనిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ వాలంటీర్ బి.కొండల్ రెడ్డి, ముక్క ఐలయ్య, సమన్వయ కర్తలుగా వ్యవహరించినట్లు తెలిపారు.

## హాయిగా చల్ల చల్లగా..

*కాళేశ్వరం, మే 5, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో సుమారు 45డిగ్రీల ఎండవేడిమిని తట్టుకో లేక గేదేలు విఐపి ఘాట్ వద్ద త్రివేణి సంఘమ గోదావరిలో హాయిగా చల్ల చల్లగా ఈదుతున్నాయి. ఈ దృశ్యం 'ప్రభాతవార్త' కెమెరాకు కంటపడడంతో క్లిక్ మనిపించింది. వేసవిలో భానుడి తాపానికి మనుషులతో పాటు పశువులు తట్టుకోలేక పోతున్నాయి. దీంతో గేదేల మంద హాయిగా చల్ల చల్లగా ఉండేందుకు గాను గోదావరిలో సరదాగా సేదా తీరాయి.






## బెల్లంకొండ వాడలో నూతన బోర్ ప్రారంభం

*కాటారం, మే 5, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి బెల్లంకొండ వాడలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు నూతన బోర్‌ను ఏర్పాటు చేసి సోమవారం ప్రారంభించినట్లు కాంగ్రెస్ నాయకులు సోమవారం తెలిపారు. ఈమేరకు కాంగ్రెస్ నాయకులు, స్థానికులతో కలిసి నూతన బోర్‌ను ప్రారంభింపజేశారు. బెల్లంకొండ కాలనీ వాసులు త్రాగునీటి సమస్యను పరిష్కరింపజేసిన మంత్రి శ్రీధర్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో చీమల రాజు, చీమల సందీప్, కొట్టె శ్రీహరి, పసుల మొగిలి, బషీర్, జాడి రాజేష్, కామిడి వెంకటరెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అజీజ్, మంత్రి ప్రభాకర్, మంత్రి శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 12 దరఖాస్తుల స్వీకరణ

*కాటారం, మే 5, ప్రభాతవార్త*




కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో 12 దరఖాస్తులను స్వీకరించినట్లు కాటారం తహశీల్దార్ ఎ.నాగరాజు తెలిపారు. దరఖాస్తులు వచ్చిన 12లో మొత్తం రెవెన్యూ శాఖకు సంబంధించినవని తెలిపారు. కార్యక్రమంలో కాటారం ఎంపిడిఒ అడ్డూరి బాబు, మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, ఏపిఒ నేరడ వెంకన్నతో పాటు ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*కాటారం, మే 5, ప్రభాతవార్త*

వల్లెంకుంట, తాడిచర్ల 33కెవి విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా నేడు ఉదయం 7:30నిమిషాల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని విద్యుత్ శాఖ కాటారం ఏడిఈ నాగరాజు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కాటారం మండలంలోని ధన్వాడ, గంగారం, దామెరకుంట, మల్హర్‌రావు మండలంలోని కొయ్యూరు, రుద్రారం, తాడిచర్ల, పెద్దతూండ్ల, మల్లారం సబ్‌స్టేషన్‌ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఏడిఈ నాగరాజు కోరారు.

## మిస్సింగ్ కేసు నమోదు

*మహదేవపూర్(కాటారం), మే 5, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామానికి చెందిన తీగల మల్లీశ్వరి అనే బాలిక పంకెనలోని కస్తూర్బా పాఠశాలలో 9వ తరగతి చదువుకుంటుందని ఈనెల 2వ తేదీ శుక్రవారం తన తల్లిదండ్రులు పనికి వెళ్లిన సమయంలో ఎవరికి చెప్పకుండా ఇంటిలో నుండి వెళ్లిపోయినదని మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ తెలిపారు. బాలిక తల్లి అయినా తీగల రజిత యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# అసమర్థ పాలనను కప్పి పుచ్చుకునే ప్రయత్నాలు చేస్తుండ్రు

**-ప్రపంచంలోనే అద్భుతమైన ప్రాజెక్టు కట్టిన కేసీఆర్**

**-కాకతీయుల ఆలోచనకు అనుగుణంగానే కాళేశ్వరం ప్రాజెక్టు**

**-కాంగ్రెస్ అంటేనే మోసం..దగా..ద్రోహం..తెలంగాణాకు శని**

**-తెలంగాణ ప్రయోజనాలను ఆంధ్రాకు తాకట్టు పెడుతున్న సీఎం**

**-మండలి బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసుధనాచారీ**

*కాళేశ్వరం, మే 5, ప్రభాతవార్త*



16నెలల అసమర్థ పాలనను కప్పి పుచ్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీ రేవంత్ సర్కార్ అనేక ప్రయత్నాలు చేస్తోందని, పాలన చేతకాక, అభివృద్ధి చేయలేక తెలంగాణాను ఆగం చేస్తున్నారని మండలి బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసుధనాచారీ అన్నారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు వాస్తవాలపై చర్చా కార్యక్రమంలో భాగంగా సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన చర్చావేదికలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలను పటాపంచలు చేయాలనే ఆలోచనతో ఈ చర్చా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆనాడు సమైఖ్యాంధ్ర పాలనలో వలసవాదులు తెలంగాణాకు దక్కాల్సిన నీళ్ల వాటాను తరలించుకుపోయి అన్ని రకాలుగా అభివృద్ధి చెంది మనపైనె పెత్తనం చెలాయించారన్నారు. 1956నుంచి2014 వరకు అనేక ఏండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ సమస్యల కాసరంగా తయారైందని, ఈ క్రమంలో తెలంగాణ సాధనే సమస్యలకు పరిష్కారమని ఉద్యమనేత కేసీఆర్ ఆలోచన చేశారన్నారు. సమైఖ్యాంధ్ర పాలనలో నీళ్లు, నియామకాలు, నిధుల దోపిడి జరిగిందని, నీళ్ల సమస్యతోనే తెలంగాణకు మేలు జరుగుతుందని గ్రహించిన కేసీఆర్ ఆ దిశగా అడుగులు వేశారని, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత ముందుగా నీళ్ల ఉద్యమం మొదలు పెట్టారన్నారు. అయితే అపార జలరాశులు ఉన్నతెలంగాణ నీటి కోసం పడుతున్న గోస విషయంలో కాకతీయులను ఆదర్శంగా తీసుకున్న కేసీఆర్ ప్రపంచంలోనే అద్భుతమైన ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, నీటిని ఒడిసిపట్టే కాకతీయుల ఆలోచనలకు అనుగుణంగా కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేశారన్నారు. పదేండ్ల పాటు కాళేశ్వరం ప్రాజెక్టుతో నీటి ప్రయోజనాలు పొందామని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టును నిర్వీర్యం చేయాలనే కుట్రలు చేస్తున్నారన్నారు. సాగునీటి రంగంలో అపురూపమైన ప్రగతిని చూసిన కాంగ్రెస్ ఆ ప్రాజెక్టు విషయంలో కేసీఆర్ అవినీతికి పాల్పడ్డాడని ప్రజలను నమ్మించే కుట్రలు చేశారని, అద్భుత ప్రాజెక్టును వక్రీకరించి అపోహలు సృష్టించే ప్రయత్నాలు చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి తెలంగాణ ముఖ్యమంత్రి ఏజెంట్ అనే విషయం అందరికి తెలిసిందేనని, ఇద్దరి సీఎంల సమిష్టి ప్రయోజనాల కోసం ఈ ప్రాంత ప్రయోజనాలను ఆంధ్రకు తాకట్టు పెట్టి ప్రయోజనం పొందేందుకు కుట్రలు చేస్తున్నారన్నారని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధూకర్, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, నడిపెల్లి దివాకర్ రావు, కోరుకంటి చందర్, దుర్గం చిన్నయ్య మాజీ జడ్పీ చైర్‌పర్సన్‌లు దావ వసంత, జక్కు శ్రీ హర్షిణి-రాకేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితుల నుంచి 16 ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా ఉంటూ వారి సమస్యలను ఓపికతో విని పరిష్కరించాల న్నారు. డ్రగ్స్,మత్తు పదార్థాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బాధితుల సమస్యలు సత్వరంగా పరిష్కరించాలని సంబధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.

# కాంగ్రెస్ లీడర్ల అండదండలతో ఆదివాసులపై దాడులు

**-నిందితులకు సహకరిస్తున్న కాంగ్రెస్ లీడర్లు**

**-కేసులు నమోదు చేయకుండా పోలీస్ అధికారులపై ఒత్తిడి**

**-తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్**

*కాటారం, మే 5, ప్రభాతవార్త*



ఆదివాసులపై రోజురోజుకు ఆధిపత్య కులాల దాడులు ధమనకాండలు పెరుగుతున్నాయని, అధికార పార్టీ నాయకులు బాధితుల పక్షాన నిలబడాల్సింది పోయి దాడులు చేసినటువంటి ఆధిపత్య కులాలకు అండగా నిలబడడం సరికాదని, ఇలాంటి కాంగ్రెస్ పార్టీ నాయకుల మొండి వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు. కాటారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కాల్నేని సమ్మయ్య పై అదే గ్రామానికి చెందిన గుడిసెల సాయి రెడ్డి అకారణంగా ఏప్రిల్ 30న దాడి చేయడం జరిగిందని, బాధితుడు కాల్నేని సమ్మయ్య పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసి మెడికల్ రిపోర్టు కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆ తరువాత సాక్షులను కూడా విచారించగా జరిగిన దాడి నిజమే అని నిర్ధారణ అయిందని, అయినప్పటికీ ఐదు రోజులు గడుస్తున్నా ఒకవైపున పోలీస్ అధికారులు అట్రాసిటీ కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ లీడర్లు కేసు నమోదు చేయకుండా పోలీస్ అధికారులను ఒత్తిడి చేయడం సిగ్గుమాలిన చర్య అని వారు మండిపడ్డారు. అదేవిధంగా మహ ముత్తారం మండలం బోర్ల గూడెం గ్రామం నాయక పోడు తెగకు చెందిన గుండపు సాగర్‌పై అదే గ్రామానికి చెందిన ఆధిపత్య కులం దాడి చేసిందని అక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేసిన వారి వైపునే నిలబడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల వైఖరి మార్చుకొని, ఏమైనా మానవత్వం ఉంటే నైతిక విలువలు ఉంటే ఆదివాసులైన బాధితుల పక్షాన నిడబడాలని అన్నారు. లేదంటే మనువాద చాతుర్వర్ణ వ్యవస్థ సృష్టించిన అస్పృశ్యత అంటరానితనం ఆధిపత్య వర్గాల అహంకార ధోరణలకు ఆజ్యం పోసినోళ్లు అవుతారని, మున్ముందు ఆధిపత్య కుల దురహంకార దాడులు పెరుగుతాయని వారు హితవు పలికారు. ఆదివాసి కాల్నేని సమ్మయ్యపై దాడిచేసి కొట్టిన దుండగుడిపై వెంటనే అట్రాసిటీ కేసు నమోదుచేసి కఠినంగా శిక్షి ంచి, మళ్ళీ ఇలాంటి దురాగతాలు పునరావృతం కాకుండా చూడాలని, లేనియెడల ఎస్సీ ఎస్టీ కమిషన్, మానవ హక్కుల కమిషన్‌కు కంప్లైంట్ చేస్తామని, అదేవిధంగా ధర్నాలు, రాస్తారోకోలు చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.

## ప్రజావాణి వినతులను పరిష్కరించాలి

ప్రభాతవార్త సుబేదారి:

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న సంబంధిత శాఖల అధికారులను వినతులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలను పెండింగ్ లో లేకుండా పరిష్కారానికి చర్యలు



చేపట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 143 వినతులను అందజేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## ఉమ్మడి వరంగల్ జిల్లా పదవ తరగతి టాపర్ కి ఘన సన్మానం

ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం మే 5:



స్థానిక 53వ డివిజన్ ఆదర్శ కాలనికి చెందిన మేకల కిషోర్ గాంధీ స్వప్నల కూతురు శ్రీనిత్య పదవ తరగతి పరీక్షలో 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన సందర్భంగా సోమవారం నాడు ఆదర్శ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీనిత్యను ఘనంగా సత్కరించి "ఆదర్శ ప్రతిభ అవార్డు" ను అందజేసారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు మాట్లాడుతు శ్రీనిత్య ఎంతో క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ప్రథమ స్థానం సాధించి తల్లిదండ్రుల మరియు ఆదర్శ కాలని పేరు నిలిపి అందరికీ ఆదర్శంగా నిలిచిందన్నారు. కాలనీకి చెందిన విద్యార్థులందరూ కూడా వారి వారి రంగాలలో ఉన్నత స్థానాన్ని సాధించడానికి కృషి చేయాలన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తూడి విద్యాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల వేణు, కోశాధికారి నరసింహ స్వామి మరియు కమిటీ సభ్యులు రాంరెడ్డి, కుమారస్వామి, చంద్రమోళి, సంజీవరెడ్డి,పున్నం శ్రీను, పైడిపాల రమేష్, వనజ, సుమలత, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో జన, కులగణనచారిత్రాత్మకమైన నిర్ణయం

### బీజేపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్

పరకాల మే 5 (ప్రభాత వార్త)

దేశంలో జన కులగణన నిర్ణయం ఓబీసీలకు రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగాల పరంగా మరింత అవకాశాలు లభిస్తాయని బీజేపిపరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం పాటు పడే పార్టీ భారతీయ జనతా పార్టీ అని పేర్కొన్నారు. దేశంలో జనగణనతో పాటు కులగణన చేయడం చారిత్రాత్మకమైన నిర్ణయమన్నారు.దేశంలో 60 శాతానికి పైగా జనాభా ఉన్న బీసీలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఈ నిర్ణయం ఓబీసీలకు గొప్ప గుర్తింపు అని రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగాల పరంగా ఓబీసీలకు అవకాశాలు మరింత పెరుగుతాయన్నారు. ఓబీసీలు ప్రధానమంత్రి నరేంద్రమోడీకి రుణపడి ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా బీసీలను జెండాలు మోసే బానిసలుగానే వివిధ రాజకీయ పార్టీలు చూసాయని కానీ బీసీ రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగే విధంగా ఈ నిర్ణయం తీసుకోవడం ద్వారా దేశ ప్రజలందరూ నరేంద్ర మోడీకి రుణపడి ఉన్నారని అన్నారు.



భారతీయ జనతా పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడే పార్టీ అని తెలిపారు.

## వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

పరకాల మే 5 (ప్రభాత వార్త)

రైతులు కాలానికి అనుగుణంగా పంట మార్పిడిపై దృష్టి సారించాలనీ, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెంకటాపురం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన ప్రాముఖ్యతను వివరించారు. స్థిరమైన పద్ధతుల్లో వ్యవసాయాన్ని కొనసాగించడానికి రైతులు ఎప్పటికప్పుడు కొత్త సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన వివరించారు. మే 5 నుండి జూన్ 18 వరకు కొనసాగే ఈ కార్యక్రమం వ్యవసాయ శాస్త్రవేత్తలకు, రైతులకు మధ్య ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తోందన్నారు. అనంతరం శాస్త్రవేత్తలు మాట్లాడుతూ స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, నేల ఆరోగ్య నిర్వహణ, పంట మార్పిడి, యూరియా



యొక్క సరైన వినియోగం, వ్యవసాయంలో నీటి యాజమాన్యం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించి సందేహాలను నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ బి. రాజు ,డాక్టర్ కే .స్వాతి, వ్యవసాయ విస్తరణాధికారులు కాటంరాజు, వ్యవసాయ కళాశాల వరంగల్ విద్యార్థులు, వెంకటాపూర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సమ్మెకు దూరంఆర్టీసీ జాక్ చైర్మన్ అశ్వద్ధామ రెడ్డి

మే 5, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :

అశ్వద్ధామ రెడ్డి నాయకత్వం లోని ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆర్టీసీ సమ్మెకు దూరంగా ఉండాలని జాక్ నిర్ణయించినట్లు జాక్ చైర్మన్ అశ్వద్ధామ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం ఆర్టీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని జాక్ సభ్యులు కలిసిన సందర్భంగా త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని, ప్రస్తుత పరిస్థితిలో సమ్మె చేయడం సబబు కాదని, ఆర్టీసీ రక్షణ కట్టుబడి ఉన్నామని అతి త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇవ్వడంతో ప్రభుత్వానికి ఒక అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో అశ్వద్ధామ రెడ్డి నాయకత్వంలోని జాక్ సమ్మెలో పాల్గొనడం లేదని అన్నారు. సోమవారం రవాణా శాఖ మంత్రి తో జరిగిన చర్చల్లో ముఖ్యంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, 2021 పే స్కేల్, ఉద్యోగ భద్రత, యూనియన్ల పునరుద్ధరణ. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వవలసిన 2017 పిఆర్సి బకాయిలు, కారుణ్య నియామకాలు రెగ్యులర్ ప్రాతిపదికన చేయాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వ కొనుగోలు చేసి నిర్వహించాలని తదితర ప్రధాన డిమాండ్లతో రవాణా శాఖ మంత్రి కి జాక్ నాయకులు కలవడం జరిగింది ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి ముఖ్య మంత్రి చర్చించి త్వరలోనే అన్ని యూనియన్ల నాయకులతో మాట్లాడి కార్మిక సమస్యలు పరిష్కరిస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చినట్లు జాక్ చైర్మన్ అశ్వధామ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. అశ్వద్ధామ రెడ్డి కార్మిక ద్రోహిని అని కొంతమంది పత్రిక ప్రకటన చేస్తున్నారని, కార్మిక ద్రోహులను పక్కన పెట్టుకొని నన్ను కార్మిక ద్రోహి అని అనడాన్ని ఖండిస్తున్నానని జాక్ చైర్మన్ అశ్వద్ధామ రెడ్డి అన్నారు. కార్మిక ద్రోహులు ఎవరో కార్మికులకు తెలుసని అన్నారు. కాబట్టి రేపు జరిగే సమ్మెకు అశ్వద్ధామ రెడ్డి నాయకత్వం జాకు ఎటువంటి సంబంధం లేదని అన్నారు. త్వరలోనే ప్రభుత్వం సమస్యలు పరిశీలిస్తుందని నమ్మకంతో ప్రభుత్వానికి కూడా ఒక అవకాశం ఇచ్చామని అశ్వద్ధామ రెడ్డి అన్నారు. లేని పక్షంలో అశ్వద్ధామ రెడ్డి నాయకత్వంలోని జాయింట్ యాక్షన్ కమిటీ సమ్మె నోటీస్ ఇచ్చి సమ్మె చేయటానికి కూడా సిద్ధంగా ఉందని అన్నారు.

## దేశ రక్షణలో పాల్గొన్న ఆర్మీ రిటైర్మెంట్ ర్యాలీ



వేలేరు మే 5 ప్రభాతవార్త.

భారత సైన్యంలో 22 సంవత్సరాలుగా సైనికుడిగా సేవలందించిన గొర్రె నరేష్ ఈరోజు పదవి విరమణ చెంది తన స్వగ్రామానికి విచ్చేసినందుకు గ్రామ ప్రజలు అధికంగా పాల్గొని ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామంలోని అన్ని తరాల ప్రజలు వారికి సైనిక వందనం తెలిపినారు. నరేష్ తండ్రి కీర్తిశేషులు గొర్రె శంకరయ్య, గొర్రె వెంకటమ్మ తల్లి, కుమారుడు రణవ్,శాన్వి మరియు గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు

## మల్లన్న హుండీ లెక్కింపు

ఐనవోలు,ప్రభాతవా



ప్రముఖ శైవ క్షేత్రమైన ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ వరం గల్ డివిజనల్ పరిశీలకులు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారంహుండీ లెక్కింపు చేపట్టారు.తేది. 29.03.2025 నుండి 05.05.2025 వరకు 37 రోజులకు గాను రూ. 6,0 7,555/లు వివిధ అర్జిత సేవ టి క్కెట్ల ద్వారా రూ.25,81,944/ ఆ దాయం రాగా మొత్తం రూ. 31, 89,499/ ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.అలాగే హుండీలో మిశ్రమ వెండి,బంగారం లభ్యం కా గా సీల్ చేసి తిరిగి హుండీలో వే శారు.కార్యక్రమంలో కానిస్టేబుల్ జి.పరమేశ్వరి,హెడ్ కానిస్టేబుల్ టి.సుదర్శన్ రెడ్డి, అర్చక సిబ్బంది, ఒగ్గు పూజారులు,శ్రీ లక్ష్మీ శ్రీ వెంకటే శ్వర సేవాసమితి మహబూబాబా ద్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు ప్రత్యక్ష పోరాటం చేయాలి

**పెండింగ్ లో ఉన్న 57 డిమాండ్లను పరిష్కరించాలి 51**

**ఫిట్మెంట్తో పిఆర్సి వెంటనే ఇవ్వాలి**

**ములుగు జేఏసీ చైర్మన్ పోలురాజు**

*ములుగు, మే 5, ప్రభాతవార్త :*

ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం తెలంగాణ ఎంప్లాయిస్, గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్ వర్కర్స్, పెన్షనర్స్ ప్రత్యక్ష పోరాటానికి దిగాలని జేఏసీ ములుగు జిల్లా చైర్మన్ పోలురాజు అన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ భాగలింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జెఏసి చైర్మన్ మారం జగదీశ్వర్ అధ్యక్షతన రాష్ట్ర సదస్సు నిర్వహించగా ఈ సదస్సుకు పోలురాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు ఇవ్వాల్సిన




న్యాయపరమైన బెనిఫిట్స్ను ఇవ్వడంలో ప్రభుత్వం నిరక్ష ్యంగా ఉంటుందని హక్కులు సాధించాలంటే భౌతికంగా పోరాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. పెండింగ్లో ఉన్న 5 డిఏలు వెంటనే చెల్లించాలని, పెండింగ్లో ఉన్న 10 వేల కోట్ల బకాయిలు బిల్లులను విడుదల చేయాలని, ఏప్రిల్ మే నెలలోనే సాధారణ బదిలీలు చేపట్టాలని సమయానికి డిపిసిలను ఏర్పాటు చేసి పదోన్నతులు కల్పించాలని పిఆర్సి కమిటీ నివేదికను ప్రభుత్వం తెప్పించుకొని 51!! ఫిట్మెంట్ వెంటనే అమలు చేయాలని రాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డులు వెంటనే ఇవ్వాలని జిఓ 317 ను సమీక్షి ంచి బాధితుల బదిలీల కోసం సూపర్ న్యూమరి పోస్టులను కల్పించి వీలైనంత త్వరగా స్థానికత కోల్పోయిన ఉద్యోగ ఉపాధ్యాయులను తిరిగి వారి స్థానిక జిల్లా, జోన్లకు కేటాయించాలన్నారు. సిపిఎస్ ను రద్దుచేసి, ఓపిఎస్ పథకాన్ని పునరుద్ధరించాలని చాలా కాలంగా పెండింగ్లో ఉన్న 57 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ రాష్ట్రస్థాయి సమావేశానికి ములుగు జిల్లా జేఏసీ కన్వీనర్ రాజుతోపాటు కో కన్వీనర్లు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మార్క్సిజమే మహోన్నత మానవతా సిద్ధాంతం

**విప్లవం సాధించడమే మార్క్స్ కు అర్పించే నివాళి.**

**సిపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్**

*గోవిందరావుపేట: ప్రభాతవార్త.*



విశ్వ విఖ్యాత ఆర్థికవేత్త, సామాజిక శాస్త్రవేత్త, రాజనీతిజ్ఞుడు, మహోపాధ్యాయుడు, గడచిన సహస్రాబ్దిలో ప్రపంచాన్ని ప్రభావితం చేసిన వారిలో ప్రథముడుగా గుర్తించబడ్డ విశ్వ మానవుడు కారల్ మార్క్స్ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్ర పటం పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ములుగు జిల్లా కమిటీ సమావేశం పసర సిపిఎం పార్టీ కార్యాలయంలో తుమ్మల వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవి కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ,ప్రస్తుత ప్రపంచం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభానికి మార్క్సిజం పరిష్కారం చూపుతుందని అన్నారు.మార్క్స్ చెప్పినట్టుగా ఖిఖిపెట్టుబడి అతి కొద్దిమంది చేతుల్లో పోగుబడి, సంపద కేంద్రీకరించబడడానికి దారితీస్తుంది. మరోవైపు కోట్ల మంది ప్రజా బాహుళ్యం చేతిలో కొనుగోలు శక్తి క్షీ ణిస్తుంది. ఉత్పత్తి సామాజికంగా జరిగినా ఉత్పత్తి, సహజ వనరులపై కొద్దిమంది వ్యక్తులకే ఆధిపత్యం ఉండటం అనే పెట్టుబడిదారీ వ్యవస్థ పునాదిలోనే సంక్షోభం ఉంటుంది. ఉపాధిరహిత, ఉపాధిని దెబ్బతీసే అభివృద్ధి నమూనా వల్ల కొత్త ఉపాధి అవకాశాలు క్షీ ణించడంతోపాటు, కోట్లాది ప్రజలు జీవనాధారం కోల్పోవడం, స్థిరత్వం, భద్రత లేని కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ పద్ధతుల్లోనే పరిమితంగానైనా ఉపాధి వెతుక్కోవల్సి రావడం నేడు చూస్తున్నాం. ప్రభుత్వరంగ సంస్థలుగా ఉన్న ప్రజల ఆస్తులను, జాతి సంపదగా ఉండాల్సిన సహజ వనరులను లూటీ చేయడం, గనులు, భూములు, అడవులు, నదులు, సముద్రాలు, ఇంధనం లాంటి అన్నింటినీ కొద్ది కుటుంబాల వారే లూటీ చేయడం, కార్పొరేట్, గుత్త సంస్థల అపరిమితమైన, అనుచితమైన లూటీకి అడ్డంకిగా ఉన్న లాభాలతో నడుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలున్న ఇనుముఉక్కు, చమురు, సహజవాయువు, బొగ్గు, బ్యాంకులు, ఇన్సూరెన్స్, ఓడ రేవులు, రవాణా, విద్యుత్, కమ్యూనికేషన్స్ ఇంకా అనేక రంగాలను కారుచౌకగా లేదా ఉచితంగా కొట్టేయడం నయా ఉదారవాద ఆర్థిక విధానాలు అనే క్రూరమైన ముసుగులో యథేచ్ఛగా నడుస్తున్నది. భారతదేశంలో మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గతంలోని ప్రభుత్వం కంటే దూకుడుగా కార్పొరేట్లకు, విదేశీ పెట్టుబడికి గులాంగిరి చేసే విధానాలను అమలు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడీ కృష్ణా రెడ్డి, జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకట రెడ్డి, రత్నం రాజేందర్, పొడిల్ల చిట్టి బాబు, రఘుపతి, వాసు, జిల్లా కమిటీ సభ్యులు మల్లారెడ్డి, ఆగి రెడ్డి, గఫుర్, సౌమ్య,చిన్న, దేవయ్య, కృష్ణబాబు, దామోదర్, రాజేష్,

## మల్లూరు బ్రహ్మోత్సవాలకు బస్సులు

**జోష్నా డిపో మేనేజర్.**

*మంగపేట మే5, ప్రభాతవార్త*



మంగపేట మండలంలోని మల్లూరుశ్రీ హేమాచల లక్షీ ్మ నరసింహస్వామి దేవస్థానం లో తేదీ ఈనె08/05/2025 నుండి 10/05/2025 వరకు జరుగుచున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రవాణా సౌకర్యార్థం ఏటూరు నాగారం నుండి మల్లూరు దేవస్థానం నకు ప్రతి 40 నిమిషాలకు ఒక బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా స్వామి వారి కళ్యాణం జరిగే రోజు తేదీ 12/05/2025 న మరియు నాగవెల్లి కార్యక్రమం జరిగే రోజు తేదీ16/05/2025 న బస్సుల సంఖ్యను పెంచి ప్రతి 20 నిమిషములకు ఒక బస్సు ను ఉదయం 7 గంటల నుండి నడపబడును.కావున భక్తులు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోగలరని ఆమె కోరారు.

## కాటాపురం హైస్కూల్ విద్యార్థులు ఘనకీర్తిచాటే

**కార్పోరేట్ పాఠశాల్లకు థీటుగా ఫలితాలు సాదించె.**

**హైస్కూల్ హెడ్మాస్టర్, ఉపాధ్య ద్యాయులకు అభినందనలు**

*తాడ్వాయిప్రభాతవార్త మే 05*

మండలంలోని కాటాపురం విద్యార్థులు ఘనకీర్తీచాటుతున్నారు. ఇటీవాల విడుదలైన పదిఫలితాలలో జిల్లాస్థాయిలో ఇద్దరు విద్యార్థులు ప్రతిభకనభరిచారు. మండల టాఫర్లుగా కాటశ్వేత, నిజామొద్దీన్ ఇద్దరు విద్యార్థులు ప్రథమస్థానంలో, గండు దీక్షి త రెండొస్థానంలో ప్రతిభచూపారని తెలిపారు. పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు హైస్కూల్ నుంచి క్రాస్ రోడ్ దాక బారీర్యాలీ నిర్వహించారు. టపాసులు కాల్చిసంబరాలు చేశారు. ఈసందర్భంగా మాజి ఎంపిటీసిలు పులినర్సయ్య, దానుక నర్సింగరావు మాట్లాడుతు కాటాపురం మారుమూల ప్రాంతంలో ఉన్నప్పటికి మెరుగైన పలితాలను సాదిస్తున్నారన్నారు. ఇటీవాల విడుదలయిన పదిఫలితాల్లో ఇద్దరు విద్యార్థులు మండల టాఫర్లుగా నిలిచి ఘనకీర్థి చాటారన్నారు .అంతేకాకుండా జిల్లాలోనె ప్రథమ, ద్వితీయ స్తానంలో రానించడం అభినందించ దగ్గవిషయ మన్నారు.హెడ్మస్టర్ ప్రోత్సాహం, ఉపాద్యాయులు మెరుగైన విద్యాబోదన, విద్యార్థులు ప్రతిభవంతులుగా ఎదుగుటకు కారనమన్నారు. గడచిన మూడేండ్లుగా కాటాపురం హైస్కూల్ చరిత్రసృష్టించు తుందన్నారు. ఈఏడాదికూడ ప్రభంజనం సృష్టించడం ఎంతొగర్వకారణం అన్నారు. కాటాపురం హెడ్మాస్టర్ ఉపాద్యాయులను జీల్లాకలెక్టర్ దివాకర్ టి ఎస్ సన్మానించడం ఎంతొగొప్పవిషయమని తెలిపారు. కాటాపురం ఫహైస్కూల్ అభివృద్ధికి ఎన్ ఆర్ ఐ లు సాహాయ సాకారాలు చేస్తె వాల్లకు పేరుకీర్థులు ఉంటాయన్నారు. హెడ్మాస్టర్ సక్రునాయక్ అనుసందాన అనుభవజ్ఞుడు నిలువడం జిల్లాకే తలమానికం నిలిచిందన్నారు కాటాపురం ప్రతిభసంబరాలు మండల వ్యాప్తంగా సంచలనం కలిగించిందన్నారు.




## హీరో విజయ్ దేవరకొండను వెంటనే అరెస్టు చేయాలి

**తెలంగాణ గిరిజన శక్తి ములుగు**

**జిల్లా అధ్యక్షులు మూడ్ విరేష్ నాయక్**

*ములుగు, మే, 5 ప్రభాతవార్త :*



హీరో సూర్య నటించిన 'రెట్రో' సినిమా ఆడియో విడుదల కార్యక్రమానికి హాజరైన సినీ నటుడు విజయ్ దేవరకొండ, గిరిజనుల గురించి మాట్లాడుతూ 500 సంవత్సరాల క్రితం వారు బుద్ధి లేకుండా, మినిమమ్ కామన్ సెన్స్ లేకుండా కొట్టుకున్నారని వ్యాఖ్యానించారు. మా జాతి బిడ్డలను పాకిస్తాన్ ఉగ్రవాదులతో పోల్చి, గిరిజనుల మనోభావాలను కించపరిచే విధంగా వ్యాఖ్యానించడం పట్ల తెలంగాణ గిరిజన శక్తి తీవ్రంగా ఖండిస్తుంది. సినీ నటుడు విజయ్ దేవరకొండపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి.

## పాకిస్తాన్ ప్రజలు ఉంటే వీసాలు తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలి

**ములుగు బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం**

*ములుగు, మే 5, ప్రభాతవార్త :*

భారతీయ జనతా పార్టీ ములుగు మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం మాట్లాడుతూ భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను బహిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. పాకిస్తాన్ మద్దతుతో ఆశ్రయం పొందిన ఉగ్రవాదులు గత నెల ఏప్రిల్ 22న కాశ్మీర్లో ప్రహల్గాం ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడడంతో 26 మంది అమాయక పౌరుల ప్రాణాలను బలిగొన్న విషయం దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులపై మునుపెన్నడూ లేని విధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని సంకల్పించారు. ఈ చర్యల ద్వారా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే సంస్థలు లేదా దేశాలు తప్పించుకోలేవని మోడీ స్పష్టం చేశారు. ములుగు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న లేదా వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తానీ జాతీయవాదులు అందరిని వెంటనే గుర్తించాలని జిల్లా కలెక్టర్ కి చెప్పడం జరిగింది. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన మరియు తీవ్రమైన అంశం కావున అటువంటి వ్యక్తుల వివరాలను ఆలస్యం చేయకుండా ములుగు జిల్లా కలెక్టర్ జాబితా తయారు చేయాలి అని సూచించారు . అవసరమైన విధంగా వెంటనే చట్టపరమైన చర్యలు చర్యలను తీసుకొని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుకూలంగా స్థానిక పరిపాలన శాఖ వేగంగా తగిన నిర్ణయాలు తీసుకుంటూ చర్యలు తీసుకుంటారని మేము విశ్వసిస్తున్నామని అన్నారు. ఇది ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతుందని భద్రత సమస్యలను ముందే గుర్తించిన సమర్థవంతంగా పరిష్కరించడంతో సహాయపడుతుందని మేము ఆశిస్తున్నాము అని అన్నారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూక్య జవహర్, బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్,జిల్లా నాయకులు దొంతిరెడ్డి రవి రెడ్డి, గాదం కుమార్, దండిగా వెంకన్న,ఎల్కతుర్తి శ్రీహరి, మండల నాయకులు ఏరువా పాపిరెడ్డి, వేల్పుకొండ రఘువీర్, సాగం పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**అవినాష్ వర్మ,సహాయ వ్యవసాయ సంచాలకులు, ఏటూరునాగారం.**

**పంట దిగుబడిలో విత్తన ఎంపిక మొదటిఎత్తు..**

**ఆదివాసి నవ నిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నరసింహమూర్తి**

**లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలి..**

ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాత వార్త,

అంతర్జాతీయ బహుళజాతి మొక్కజొన్న విత్తన కంపెనీలు ఉచ్చులో పడి ములుగు జిల్లాలోని వెంకటాపురం,వాజేడు మండలాల రైతులు ఆర్థికంగా నిండా మునిగి యాభై రోజుల పాటు ధర్నాలు,రాస్తారోకోలు చేసిన ఘటనలు రాష్ట్రస్థాయిలో విత్తన కంపెనీల ఆగడాలపై పెను సంచలనం సృష్టించిన సంగతి తెలిసింది.రైతు సంక్షేమ శాఖ వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, వ్యవసాయ శాస్త్రవేత్తలు మొదలుకొని విత్తన దందాల మోసపోయిన రైతులను పరామర్శించారు.ఇద్దరు రైతులు విత్తనోత్పత్తి సాగులో ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలు చేసుకున్నారు.వాజేడు వెంకటాపురం మండలాల వేదికగా మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుతో నష్టపోయిన రైతులకి మద్దతుగా ఆదివాసి నవనిర్మాణ సేన చేపట్టిన పోరాటం రాష్ట్ర ప్రభుత్వానికి ఓ కుదుపు.జెల్లా కాలనీలో రైతులకు విత్తన ఎంపికపై అవగాహన కల్పించిన సహాయ వ్యవసాయ సంచాలకులు..విత్తన విక్రయదారుల అక్రమాలపై జిల్లా వ్యవసాయ అధికార యంత్రాంగం ముందుగానే జాగ్రత పడినట్లు తెలుస్తోంది.ఇక్కడ రైతుకు జరిగిన విత్తన మోసం మరి ఎక్కడ



జరగవద్దనే ముందు జాగ్రత్తగా విత్తనాల ఎంపికపై ఏజెన్సీ ప్రాంతంలో రైతులకు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో అవగాహన సదస్సులు చేపడుతుంది.ఈ క్రమంలో ఏటూరునాగారం సహాయ వ్యవసాయ సంచాలకులు అవినాష్ వస్మోమవారం జెల్లా కాలనీలో ఆదివాసి నవ నిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి తో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులతో సమావేశం పెట్టి కరపత్రాలు పంచినారు.విత్తనాల విక్రయదారులతో సమావేశం..వెంకటాపురం మండలంలోని పాత్రాపురం గ్రామంలోని రైతు వేదికలో మండలంలోని ఎరువులు,పురుగుమందులు,విత్తనాల విక్రయదారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.నకిలీ విత్తనాలు,ఎరువులు, పురుగు మందులు రైతులకు విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వారిని గట్టిగా హెచ్చరించారు.రైతులు లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల నుండి తగిన రశీదును పొంది మాత్రమే నిత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు.విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు రశీదు నందు డీలర్ లైసెన్స్ నెంబరు,రకం వివరాలు,లాట్ నెంబరు,విత్తన తయారీ, ఎక్స్పైరీ తేదీలను, పరిమాణాలను, రైతు సంతకం, డీలర్ సంతకం తప్పనిసరిగా ఉండునట్లు జాగ్రత్తలు తీసుకోవలెనని తెలిపారు.ఈ వివరాలు లేని బిల్లు వలన ఎటువంటి ఉపయోగము లేదని గమనించగలరన్నారు.పంట వేసేటప్పుడు కొంత మేర విత్తనాలను నిల్వ ఉంచుకోవడం ఉపయోగకరమన్నారు.పంట వేసిన తరువాత విత్తన పంచులను, బిల్లును పారవేయకుండా జాగ్రత్త చేయాలన్నారు. రైతు తీసుకున్న విత్తనాలలో ఏవైనా సమస్యలు ఏర్పడినప్పుడు నష్టపరిహారం పొందుటలో ఇవి సహాయపడతాయన్నారు.విత్తన ఎంపికపై రైతులు పూర్తి అవగాహనతో ఉండాలి..విత్తనాలకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదురైతే సమీప వ్యవసాయాధికారిని సంప్రదించగలరన్నారు.ప్రస్తుత వానాకాలం పంటల సాగుకు అవసరమైన విత్తనాల కొనుగోలు విషయంలో రైతు సోదరులు సరైన అనగాహన కలిగి ఉండాలన్నారు.తద్వారా భవిష్యత్తులో జరగే పంటనష్టాలకు తగిన పరిహారాన్ని పొందవచ్చన్నారు.వ్యవసాయశాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి..గ్రామాల్లో రాత్రికి రాత్రి వచ్చి విక్రయించే నకిలీ విక్రయదారుల నుండి ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదన్నారు.బిజి3 పేరుతో చలామణి అవుతున్న హెచ్ టి పత్తి విత్తనాలకు జి.ఈ.ఏ.సి. అనుమతి లేనందున ఈ రకం విత్తనాలను కొనడం,అమ్మడం,సాగుచేయడం నేరమన్నారు. లూజుగా ఉన్న సంచులు,పగిలిన పాకెట్ల డబ్బాల్లో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదని తెలిపారు.గడువు దాటిన విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనరాదని సూచించారు.కొనుగోలు చేసిన విత్తన ప్యాకెట్ నుండి డబ్బాలపై సీలు ఉందా లేదా అని సరిచూసుకోవాలన్నారు.విత్తన పాకెట్లపై ముద్రించిన సమాచారాన్ని బిల్లులో ఉన్న వివరాలతో సరిచూసుకోవాలి.బిటీ కాటన్ విత్తన ప్యాకెట్లపై జి.ఈ.ఏ.సి. అప్రూవల్ నెంబర్ తేది, సదరన్ జోన్ అనగా తెలంగాణ రాష్ట్రంలో సాగు చేయుటకు అనువైనదో కాదో విత్తన పాకెట్ పై ఉన్న సమాచారంలో సరి చూసుకోవాలన్నారు.విత్తన ప్యాకెట్ని, బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవడం తద్వారా జన్యు స్వచ్ఛత లోపాల వల్ల లేదా మొలక శాతం తక్కువైనప్పుడు తగిన పరిహారం కోరే హక్కు రైతుకు ఉంటుందన్నారు.ఖరీఫ్ సీజన్ దగ్గర పడుతుండడంతో నకిలీ విత్తనాలు, నకిలీ మందులు అమ్మే కేటుగాళ్ళ భారిన పడి రైతులు ప్రతి యేట తీవ్రంగా నష్టపోతున్న అంశంపై రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు.

# పది ఫలితాల్లో ఉత్తమ విద్యార్థులకు నగదు పురస్కారం

**విద్యతోనే ఏదైనా భవిష్యత్తు.**

**కాకతీయ వాకర్స్ కమిటీ మండల అధ్యక్షుడు దిడ్డి మోహన్ రావు.**

గోవిందరావుపేట ప్రభాతవార్త.

సోమవారం నాడు పసర జడ్పీ హె చ్ ఎస్ హై స్కూల్ పదవ తరగతి, పది ఫలితాల్లో టాపరుగా బెజ్జరయిన స్రవంతి,555/600 ఉత్తీర్ణత సాధించగా, పసర హై స్కూల్ విద్యార్థి మెరుగు నాగ చరణ్ 550 /600పసర గ్రామానికి చెందిన ఈ విద్యార్థిని, విద్యార్థిలను కాకతీయ వాకర్స్ క్లబ్ మండల అధ్యక్షుడు దిడ్డి మోహన్ రావు, కాకతీయ వాకర్స్ గౌరవ అధ్యక్షులు మండల మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుమారస్వామి, కోశాధికారి భూక్య బాబురావు, కాకతీయ వాకర్స్ కమిటీ 60 మంది సభ్యుల ఆధ్వర్యంలో మొదటి ర్యాంకు సాధించిన బెజ్జారయిన స్రవంతి ని శాలువలతో ఘనంగాసత్కరించారు,సన్మానం చేసి నగదు రూపంలో ఎనిమిది వేల రూపాయలను



స్రవంతికి అందించారు. అదేవిధంగా రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థి మెరుగు నగా చరణ్ శాలువలతో ఘనంగా సత్కరించారు. సన్మానం చేసి ఐదు వేల రూపాయలు నగదుగా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, దిడ్డి మోహన్ రావు మాట్లాడుతూ, విద్యతోనే ఏదైనా భవిష్యత్తు అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులు ఉన్నతమైన ఫలితాలు సాధించడం ఎంతో సంతోషించదగిన విషయమని అన్నారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషితో,( 500) మార్కులకు పైగా 9 మంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నతమైన ఫలితాలు సాధించారని కొనియాడారు. అదేవిధంగా, బాబురావు, డాక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ,విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో, లక్ష్య సాధనకు ఏకాగ్రతతో చదువుతేనే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చునని విద్యార్థులకు సూచించారు. విద్యతోనే ప్రతి విద్యార్థికి ఉజ్వాలభవిష్యత్తు ఉంటుందన్న విషయాన్ని మరచిపోకూడదని బాబురావు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ పిఎస్ సిఎస్ చైర్మన్ ఈదునూరి వెంకట పాపిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, కాకతీయ వాకర్స్ కమిటీ సభ్యులు,బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, అనిశెట్టి రామకృష్ణ, ఏనుగు రవీందర్ రెడ్డి, మద్దినేని రామరాజు, కర్ర సాంబశివరెడ్డి, డాక్టర్ కుమార్, మాలోత్ వీరు నాయక్, డాక్టర్ వెంకటేశ్వర్లు, ముంద్రాతి శ్రావణ్, సోమేశ్వరరావు, అడిచర్ల రాజమల్లు,తీగల సమ్మిరెడ్డి, మోపిదేవి సమ్మయ్య,సంఘం సురేందర్, సమ్మయ్య, సామమల్లారెడ్డి, గణేష్, కూరాకుల సమ్మయ్య, లక్ష్మణ్, సుమన్, పాపన చంద్రం, భాస్కర్, నిడుమోలుసాంబయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఏటూర్‌నాగారం వార్త

## ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో ఉచిత ప్రవేశానికి ప్రవేశ పరీక్ష

ప్రభాతవార్త ఏటూర్ నాగారం :



స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ప్రగతి విద్యా నికేతన్ హైదరాబాద్ పాఠశాలలో ఉచిత ప్రవేశం కొరకు టాలెంట్ టెస్టును సోమవారం పీ పుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ మరియు టిఎస్ యుటిఎఫ్ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరిగినది.హైదరాబాదులోని ప్రగతి విద్యానికేతన్ పాఠశాల అడ్మిషన్ కోసం నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ ను ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు మాట్లాడుతూ పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ వారు రాష్ట్ర స్థాయిలో ప్రతి గ్రామం నుంచి ఒక విద్యార్థి కి ఉచిత విద్య అందించాలని లక్ష్యంతో టెస్ట్ నిర్వహించి విద్యార్థుల ను ఎంపిక చేయడం జరుగుతుందని అలాగే తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రశ్నాపత్రాన్ని ఏటూర్ నాగారం మండల విద్యాశాఖ అధికారి కే మల్లయ్య, జడ్పీహెచ్ఎస్ ఎటూర్ నాగారం ప్రధానోపాధ్యాయులు వాసం సాంబశివరావు విద్యార్థులకు అందజేశారు చేశారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ అబ్జర్వర్ మురళీకృష్ణ టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి వాసుదేవ రెడ్డి, కోశాధికారి వెంకటస్వామి కార్యదర్శి కె చెంచయ్య ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి టి రవి జిల్లా అధ్యక్షుడు రవితేజ. ఉపాధ్యాయులు కోరం సత్య రావు, ఈశాన్ లింగమూర్తి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దళితుల భూములు ఆక్రమించుకున్న వారిపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు

**కబ్జా చేసిన వారి నుండి కాపాడండి బాధితులు**

**కాకి సతీష్, వేణు, రాజయ్య, చందన, సారయ్య**

ములుగు, మే 5, ప్రభాతవార్త :

ములుగు జిల్లా కేంద్రంలోని ప్రేమనగర్ గ్రామంలో తమ భూమిని కొంతమంది కబ్జా చేశారంటూ ములుగు జిల్లా కలెక్టర్కు గ్రీవెన్స్ లో సోమవారం బాధితులు ఫిర్యాదు చేశారు. గత కొన్ని ఏ ళ్ల క్రితం తాతలు, తండ్రులు నివాసం ఉన్న స్థలాలను రామచంద్ర రెడ్డి అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకొని తమకుమారులు రవీందర్ రెడ్డి, పద్మాకర్ రెడ్డిల పేరున రిజిస్ట్రేషన్ చేసి అమ్ముకున్నాడని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆరుగురు దళిత కుటుంబాలకు చెందిన 30 గుంటల స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకొని నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లు చేసి అమ్ముకున్నారని తెలిపారు. కబ్జా చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి నుండి తమ భూములు ఇప్పించాలని కాకి సతీష్, వేణు, చందన, రాజయ్య, సారయ్యలు తెలిపారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

**విద్యుత్ ఏఈ బి. రవి**

ములుగు, మే 5, ప్రభాతవార్త :

06.05.2025 మంగళ వారం రోజున ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు విద్యుత్ మరమ్మత్తులలో భాగంగా ములుగులోని కొన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ ఏఈ బి.రవి ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు లోని జిల్లా పరిషత్ ఆఫీసు, ఎంపీడీవో ఆఫీసు, కొత్త పోలీస్ స్టేషన్, హనుమాన్ నగర్, గడిగడ్డ, ఎంఎల్ఏ క్యాంప్ ఆఫీస్, బండారు పల్లి రోడ్డు, శివాలయం రోడ్డు, ఎస్సీ కాలనీ , గొల్ల వాడ, కూరగాయల మార్కెట్ , గ్రామపంచాయతీ రోడ్డు మరియు బస్ స్టేషన్ ఏరియా పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి అధికారులకు సహకరించగలరనీ ఏఈ రవి కోరారు.

# సమస్యల సత్వర పరిష్కారానికి సహకరించాలి

- సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



భూభారతి చట్టం అమలు నేపథ్యంలో సోమవారం నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రెవెన్యూ సదస్సులో భాగంగా జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ మండలం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన సందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని విశ్వనాథపురం, కొత్తపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా సందర్శించి సదస్సుల నిర్వహణ తీరును పరిశీలించారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సదరు దరఖాస్తుదారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఉన్న రెవెన్యూ అధికారులకు సదస్సుల నిర్వహణతీరుపైన కలెక్టర్ పలుసూచనలు ఇచ్చారు. దరఖాస్తుదారులు తమ సమస్యలను తెలపడంతోపాటు వాటికి సంబంధించిన ఆధారాలను కూడా దరఖాస్తుతో సమర్పిస్తే అట్టి సమస్యలు సత్వరంగా పరిష్కరించేందుకు సులుభమవుతుందన్నారు. అనంతరం ఘనపూర్, విశ్వనాథపురంలో ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. కొనుగోలు కేంద్రాలలో నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. తేమశాతం రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. తేమశాతం వచ్చిన ఏ ఒక్క ధాన్యంగింజ కూడా కేంద్రాల్లో ఉండకుడదని కొనుగోలులో ఎలాంటి ఆలస్యం జరగకూడదన్నారు. ఓపీఎంఎస్‌లో కూడా ఎప్పటికప్పుడు కొనుగోలు వివరాలు నమోదు చేయాలన్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీవో వెంకన్న, తహసిల్దార్‌లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# దోపిడి పీడనలేని సమసమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యం

నర్సంపేట, మే 5, ప్రభాతవార్త




దోపిడి పీడనలేని సమసమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యమని నర్సంపేట సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి అన్నారు. నర్సంపేట మాదన్నపేట రోడ్డు సిపిఐ కాలనీ వద్ద పంజాల చంద్రమౌళి స్థూపం వద్ద అరుణ పతాకాన్ని ఆవిష్కరించి వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీలో పనిచేసి దేశ ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించి దున్నే వాడికి భూమి కావాలని నిలువ నీడలేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కావాలని అనేక భూ పోరాటాలు నిర్వహించి దోపిడి భూములను సాధించిన చరిత్ర కలిగిన పంజాల చంద్రమౌళి ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయాలను ఉనికిపుచ్చుకొని రానున్న తరాలకు కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రను అందిస్తూ కార్పొరేట్ సంస్థలు అవలంబిస్తున్న దోపిడి విధానాలను నిర్వీర్యం చేయటకు దోపిడి పాలకవర్గాలను ఎండగట్టేందుకు కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు పోరాడుతూనే ఉంటుందని కమ్యూనిస్టులకు కాలం చెల్లిందని కమ్యూనిస్టు పని అయిపోయిందని చెప్పేటువంటి దుష్టశక్తులకు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని చెమట వాసన ఉన్నంతవరకు కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని అమరవీరులు ఏ ఆశయం కోసమైతే పనిచేశారో వారి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని చెప్పి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, సభ అధ్యక్షత వహించిన సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కె బాష్మియా, పనస ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు లక్ష్మణ, అక్కపెల్లి రమేష్, తోట చంద్రకళ, జిల్లా నాయకులు కందిక చెన్నకేశవులు, గడ్డం యాకయ్య, మియాపురం గోవర్ధన్, పాలక కవిత, బానోతు వీరునాయక్, చింతకింది కుమారస్వామి, అయిత యాకయ్య, గడ్డం నాగరాజు, అక్బర్, ఇల్లందుల సాంబయ్య, యాదగిరి సతీష్, మమత శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# జనగణన, కులగణనతో వెనుకబడిన అన్ని వర్గాలకు న్యాయం

- బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్

నర్సంపేట, మే 5, ప్రభాతవార్త



జనగణన దేశ అభివృద్ధికి మార్గదర్శమని, కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనం అని బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అన్నారు. ప్రధాని నరేంద్రమోది చిత్రపటానికి వరంగల్ రోడ్డు సర్కిల్‌లో అమరవీరుల స్థూపం వద్ద నర్సంపేట పట్టణ బిజెపి నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని నరేంద్రమోది తలపెట్టిన జనగణనతో పాటు కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. జనగణన, కులగణన సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో ముఖ్యమైన విషయమని 1972 ప్రారంభమైన ఈ కార్యక్రమం జనగణన అనేది ప్రతి పది ఏళ్లకోసారి 15 సార్లు కొనసాగించారని, చివరగా 2011లో చేపట్టగా తరువాత కోవిడ్ కారణంగా ఆలస్యం జరిగిందని వెల్లడించారు. ఈ వివరాలు సేకరించడం ద్వారా వెనుకబడిన అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం రిజర్వేషన్ల విధానం, వనరుల పంపిణీ, విద్య, ఉద్యోగం, ఎన్నో ప్రయత్నాలలో ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహరాములు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం అంజనేయులు సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్‌సింగ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బిజెపి నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే

నర్సంపేట, మే 5, ప్రభాతవార్త



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను సోమవారం పంపిణి చేశారు. నియోజకవర్గానికి చెందిన రెండు కోట్ల నలబై లక్షల విలువ గల కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్, ఎంఆర్వో, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

## ప్రజలకు ఆహ్లాదకరంగా మారనున్న బతుకమ్మ కుంట

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, మే 5 ప్రభాతవార్త :



పట్టణ ప్రజలకు తొందరలో బతుకమ్మ కుంట ఆహ్లాద కరంగా మారనుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ నిధుల నుండి కోటి 50లక్షలతో మొదలుపెట్టిన అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. బతుకమ్మ కుంట పూడికతీత పనులు దాదాపు అయిపోవచ్చాయని, దీంతో భూగర్భజల వనరులు పెరగడమే కాక, చెరువు కూడా చాలా పరిశుభ్రంగా కనపడుతుందన్నారు. బతుకమ్మ కుంట సుందరీకరణ నేపథ్యంలో గ్రిల్స్, కాలిబాట, గజిబోలు, లైటింగ్, వ్యాయామ పరికరాలు, చిన్నారుల ఆటస్థలం, ఆడుకునేందుకు పరికరాలు, చిన్న పార్కు ఏర్పాటుకు ప్రారంభించిన పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. ఎప్పటికప్పుడు మున్సిపల్ అధికారులతో అభివృద్ధి పనులపైన కలెక్టర్ సమీక్షించడంతో పాటు పలుదఫాలుగా బతుకమ్మ చెరువును సందర్శించి అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా కలెక్టర్ పర్యవేక్షణ చేయడంవల్ల దాదాపు ఒక నెలరోజుల్లో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు పూర్తి అయ్యి స్థానికులకు మంచి ఆహ్లాద కరమైన వాతావరణం లభించనుందని తెలిపారు. ఉదయం, సాయంత్రం వాకింగ్ చేసుకునేందుకు వీలు కలగడంతో పాటు, సాయంత్రం వేళ లైటింగ్, చిన్న పిల్లలకు చక్కటి ఆటస్థలం అందుబాటులో కి రానుందని కలెక్టర్ తెలిపారు.

## ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక దృష్టిసారించాలి

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా 60ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తగిన చర్యలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ ప్రజావాణిలో ఆర్డీఓ గోపీరాం, డీఆర్‌డీఓ వసంత, డీపీవో స్వరూప, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఏఓ రామారావునాయక్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

దుగ్గొండి, మే 5, ప్రభాతవార్త



మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన గోవిందు పుష్ప అనే నిరుపేద మహిళ నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా కడునిరుపేద కుటుంబానికి చెందిన వారికి రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ రూ. 5000 ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు కర్ణకంటి రాంమూర్తి, మృతురాలి బంధువులు ఇనుము ప్రభాకర్, కోట అయిలయ్య, అశోక్, రాజు, బరిగెల యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**ప్రజల నుండి వినతులు స్వీకరించిన కమిషనర్...**

**టౌన్ ప్లానింగ్ ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ వహించండి...**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు.సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ హాజరై ప్రజల




నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కారం కోసం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. అనంతరం కమిషనర్ అధికారులకు తగు సూచనలు చేస్తూ నగర వ్యాప్తం గా డీసిల్టేషన్ పనులను వెంటనే ప్రారంభించి ప్రధాన నాల పనులను వారంలోగా పూడికతీత పూర్తి చేయాలని ఇందుకు సంబంధించి శానిటేషన్ ఇంజనీరింగ్ అధికారులు సమన్వయం తో వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రజావాణి కార్యక్రమం లో భాగం గా టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన చాలా ఫిర్యాదులు పదే పదే పునరావృతం అవుతున్నాయని సరైన పరిష్కారం చూపక పోవడం వల్ల మళ్ళీ అవే ఫిర్యాదులు వస్తున్నాయని వాటిని పక్కగా అరికట్టాలని, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారం లో భాగం గా ప్రక్రియ పూర్తి అయిన దరఖాస్తు దారులకు వెంటనే ప్రొసీడింగ్స్ అందించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా......1. ఇంజనీరింగ్....282.హెల్త్ !! సానిటేషన్.....113.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)... 094.టౌన్ ప్లానింగ్... 445.మంచినీటి సరఫరా.......076.హార్టికల్చర్.....017.సాధారణ విభాగము...01 మొత్తం = 101 ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి తదితరులు పాల్గొన్నారు.

## వల్బ పూర్ లో ముఖ్యమంత్రి సహాయ నిధి చేక్కుల పంపినీ

**చెక్కులను సద్వినియోగం చేసుకోవాలి**

**కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు.కట్కూరి గౌతమ్**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*



మండలంలోని వివిధ గ్రామాలతో పాటు వల్లభాపూర్ గ్రామంలో సోమవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కట్కూరి గౌతమ్ మీడియాతో వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. లబ్ధిదారులైన దగ్గు గోపాల్ రావు తండ్రి సమ్మ రావు కు 60.000లు అదేవిధంగా కోడం శ్రీధర్ తండ్రి వెంక్రట్రజం కు 60.000 చెక్కులను వారి ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేసినట్లు ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరు గౌతమ్ తో పాటు సీనియర్ నాయకులు తంగెల పేల్లి .కొమురయ్య జక్కు రాజు కృష్ణారావు అంబాల బాబు మామునూరు ప్రభాకర్ తోపాటు లబ్ధిదారులు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు

## బిల్లుల కోసం కలెక్టరేట్ లో మాజీ సర్పంచ్ ఆందోళన

*నడికూడ, మే 5,ప్రభాతవార్త :*

గ్రామ అభివృద్ధి కోసం చేసిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు రావట్లేదు అంటూ నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో ఆందోళన చేశారు. బిల్లుల కోసం పలుమార్లు ఆఫీస్ ల చుట్టూ తిరిగిన అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదంటూ ఆయన కలెక్టర్ ప్రావీణ్య ముందు ఉద్వేగానికి లోనయ్యారు. అప్పులు చేసి పనులు చేశామని కుటుంబం రోడ్డున పడే పరిస్థితి అయిందని బిల్లులు ఇప్పించాలని అయన కలెక్టర్ ను కోరారు.ఈ క్రమంలో పోలీసులు అక్కడి నుండి అతన్ని బయటకు తీసుకువచ్చారు



## సిపిఐ ఎనిమిదవ మండల మహాసభ

**దేశంలో పేదల పక్షాన పోరాడిన పార్టీ సిపిఐ**

**కార్పొరేట్ వ్యవస్థను కాపాడేది మోడీ ప్రభుత్వం**

**రాష్ట్రంలో కాంగ్రెస్ ను ప్రభుత్వంలోకి తెచ్చింది సిపిఐ: చాడ**

**ప్రజా సమస్యలకు కాదు సమావేశాలకే మంత్రి పొన్నం: తక్కలపల్లి శ్రీనివాసరావు**

*భీమదేవరపల్లి మే 5 ప్రభాతవార్త:*

ముల్కనూర్ లోమండల సిపిఐ పార్టీ 8వ మహాసభ కామ్రేడ్స్ ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజున ప్రైవేట్ సమావేశం మందిరంలో మంచాల రమాదేవి, కొంగల రామచంద్ర రెడ్డి సంయుక్త అధ్యక్షతన ఏర్పాటుచేసిన 8వ మహాసభకు మాజీ ఎమ్మెల్యే జాతీయ సిపిఐ నాయకులు చాడ వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు పోరాటాలకు కేంద్ర బిందువుగా సిపిఐ పార్టీ నీ ప్రజలు ఆదరిస్తున్నారని వందేళ్లుగా దేశంలో సజీవంగా ఉందని అన్నారు. దేశంలో భూ పోరాటాలు భూ సంస్కరణ చేసి పేదలకు ఇండ్ల స్థలాలను సాగుభూమిని పంచడంలో దేశంలో ఏకైక పార్టీ అయిన సిపిఐ ముఖ్య భూమిక పోషించిందని గుర్తు చేశారు. దేశంలో కూలీల పక్షాన వ్యవసాయ రైతుల పక్షాన పేదల పక్షాన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం సిపిఐ పార్టీ కృషి చేసిందన్నారు. దేశంలోని పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం సహకరించకుండా కార్పొరేట్ సంస్థలైన ఆదానీ అంబానీల బకాయిలను 12 లక్షల కోట్లను చెల్లించి కార్పొరేట్ వ్యవస్థను మోడీ ప్రభుత్వం పెంచి పోషిస్తుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో సిపిఐ పార్టీ సహకారంతోనే కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చిందని అన్నారు. ప్రజా సమస్యలు విస్మరించడం వల్లనే టిఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయిందని కాంగ్రెస్ పార్టీ విస్మరిస్తే బీఆర్ఎస్ గతే పడుతుందని జోష్యం చెప్పారు. మెట్టు ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గం సాగు భూములకు నీరు అందించడం కోసం గౌరవెల్లి ప్రాజెక్టు సిపిఐ పోరాటాల వల్లనే సాధ్యమైందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని సిపిఐ పార్టీ బలోపేతం చేయడం అవసరమని విజ్ఞప్తి చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆలోచించకుండా సమావేశాల కోసమే మంత్రి పొన్న ప్రభాకర్ వస్తున్నారని రాష్ట్ర సిపిఐ సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఊట్కూరి రాములు కర్రే లక్ష్మణ్ కొట్టేపాక రవి ఆదరి రమేష్ జుర్రు సంపత్ మంచు కుమారస్వామి మమత గొర్రె బాబు సంజీవరెడ్డి కృష్ణారెడ్డి కిషన్ వెంకటేష్ రమేష్ తదితర సిపిఐ కామ్రేడ్స్ పాల్గొన్నారు






## ప్రశాంతంగా పిపిటి ( పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్)) ప్రవేశ పరీక్ష

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*




పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5, 6 ,7 తరగతుల్లో ప్రవేశానికి గాను ప్రవేశ పరీక్ష ఈరోజు( సోమవారం ) ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు హనుమకొండ మర్కజి ఉన్నత పాఠశాలలో ప్రశాంతంగా జరిగింది .ఇట్టి ప్రవేశ పరీక్ష యొక్క ప్రశ్నాపత్రాలను టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు డి కిరణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనాథ పిల్లలకు ,పాక్షి క అనాధ పిల్లలకు ,నిరుపేద విద్యార్థులకు ఐదో తరగతి నుంచి డిగ్రీ వరకు ఉచిత విద్య మరియు ఉచిత హాస్టల్ సౌకర్యం అందిస్తున్నట్లు తెలిపారు దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఈ ప్రవేశ పరీక్ష ఈరోజు నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రవేశ పరీక్ష ఫలితాలను వారం రోజుల్లో వెల్లడిస్తామని తెలిపారు .ఇంకా ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ ,వరంగల్ జిల్లాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రవీందర్ రాజు, పెండెం రాజు ,తాటికాయల కుమార్ ,సి సుజన్ ప్రసాదరావు ,జిల్లా కార్యదర్శి సిఎస్ఆర్ మల్లిక్ ,పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ ప్రతినిధి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వ శక్తి మహిళా సంఘాల బలోపేతానికి వివోఏలే మూలం

**వివో ఏ లకు విధుల పట్ల అలసత్వం తగదు**

**పెండింగ్ పనులన్నీ వారం రోజుల్లో పూర్తి చేయాలి**

**డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు మునిగాల దయాకర్ అనితలు**

*వరంగల్ కలెక్టరేట్ మే 5 ప్రభాతవార్త:*

మహిళా సంఘాల ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) గ్రామైక్య సంఘాల ద్వారా అందిస్తున్న సేవలను వివో ఏలు నిరక్ష ్యం చేయకుండా సకాలంలో పూర్తి చేయాలని డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు మునిగాల దయాకర్ అనితలు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో గ్రామైక్య సంఘాల సహాయకులకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థిక, సంక్షేమ అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయకుండా జిల్లాలో వెనుకబడిన మండలాల జాబితాలో వర్ధన్నపేట మండలం ఉండడం అందుకు వివో ఏల అలసత్వమే కారణమని అన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వివో పరిధిలోని పెండింగ్ పనులన్నీ వారం రోజుల్లో పూర్తి చేయాలని లేనిచో ఉపేక్షి ంచేది లేదన్నారు. మహిళా స్వయం సహాయక బృందాలు క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకొని సమావేశంలోనే పుస్తక నిర్వహణ జరిపి వారి ఆర్థిక సామాజిక అభివృద్ధికి గ్రామైక్య సంఘాల సహాయకులే మూలాధారమని తెలిపారు. అలాంటి వ్యక్తులు సరిగా పనిచేయునప్పుడే స్వయం సహాయక సంఘాలు గాని గ్రామైక్య సంఘాలు గాని కుంటుపడతాయని తద్వారా సభ్యులలో ఐక్యత లోపిస్తుందన్నారు. వివో ఏలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలపై నిరంతరం సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం మండల సమైక్య ఆధ్వర్యంలో వివోఏలకు జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో బ్యాంకు లింకేజీ డిపిఎం అనిత ఏపిఎం ప్రేమ్ రాజు, వేణు ఐటి యాంకర్ పర్సన్ రవి కృష్ణ సీసీలు గోలి కొమురయ్య టి. రమేష్, స్వామి మండల సమైక్య అధ్యక్షురాలు అరుణ ఎమ్మెస్ ఏ రేవతి, వివో ఏలు కవిత జ్యోతి పద్మ రమ సుభద్ర హైమ అనిత శోభ స్రవంతి ఇందిరా మంజుల తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త

# ఈనెల 7న విజయోస్తు సన్మాన సభ కార్యక్రమం

**- జిల్లా విద్యాశాఖాధికారి డి.భోజన్న**

*జనగామ టౌన్, మే 5 ప్రభాతవార్త :*



రాష్ట్ర స్థాయిలో పదిఫలితాల్లో జనగామ జిల్లా 3వ స్థానం పొందిన సందర్భంగా జిల్లా విద్యాశాఖను అభినందిస్తూ జిల్లా, మండలస్థాయిలో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులను 100శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సన్మానించడానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధ్యక్షతన ఈ నెల 7వ తేదీన మధ్యాహ్నం 2గంటలకు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో విజయోస్తు సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**-సైకిళ్ల బహుమతులు..:**

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పదవ తరగతి పరీక్షలకు ముందు విద్యాశాఖపై సమీక్షా సమావేశంలో ప్రకటించిన విధంగా జిల్లా, మండల, మేనేజ్మెంట్, సంక్షేమ వసతి గృహాల వారీగా ఉన్నత మార్కులు పొందిన 23మంది విద్యార్థులకు ఈ సభలో సన్మానంతోపాటు వారికి సైకిళ్లను బహుమతిగా అందజేయనున్నారు. అలాగే వందశాతం ఫలితాలు సాధించిన 152పాఠశా లల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలకు ప్రశంసాపత్రాలను అందిస్తారని వెల్లడించారు. సన్మాన గ్రహీతల జాబితా సమాచారం మండల విద్యాశాఖ అధికారులకు, ప్రిన్సిపాల్స్‌కు, ప్రధానోపా ధ్యాయులకు తెలియజేయడం జరిగిందని, ఆహ్వానితులు నిర్దేశించిన సమయంలో హాజరై, ఈ విజయోస్తు సభను విజయవంతం చేయాలని కోరారు.

## బైక్‌ను ఢీకొన్న కారు

**- ఒకరు మృతి.. మరొకరికి గాయాలు**

*రఘునాథపల్లి, మే 5 ప్రభాతవార్త :*



వరంగల్ –హైదరాబాద్ జాతీయ రహదారిపై రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామం వద్ద ద్విచక్ర వాహనంను కారు ఢీకొన్న సంఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల ప్రకారం సోమవారం మధ్యాహ్నం ద్విచక్రవాహనంపై అన్నాచెల్లెలు మట్టెవాడ విజయ, లింగస్వామి వెళ్తుండగా వెనుక నుంచి టీఎస్ 11 ఇవై 5448నంబరుగల కారు ఢీకొనడంతో విజయ అక్కడికక్కడే దుర్మరణం చెందగా, బైక్ నడుపుతున్న లింగస్వామి తీవ్రంగా గాయపడ్డాడు. లింగస్వామిని చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా, మృతురాలు విజయ స్వగ్రామం స్టేషన్‌ఘన్పూర్ మండలం చాగల్ కాగా, తీవ్రంగా గాయపడి లింగస్వామిది రఘునాథపల్లి మండలం కొమ్మల్ల గ్రామం అని తెలిసింది. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటినా ఘటన స్థలానికి చేరుకున్నారు. జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ నరేష్ యాదవ్ ప్రమాద తీరును పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రారంభమైన పాఠ్యపుస్తకాల పంపిణీ

*జనగామ టౌన్, మే 5 ప్రభాతవార్త :*



వచ్చే విద్యాసంవత్సరం 2025-26కోసం జిల్లా కేంద్రం నుండి మండలాలకు ప్రభుత్వ పాఠ్యపుస్తకాల పంపిణీని జిల్లా విద్యాశాఖాధికారి డి.భోజన్న ప్రారంభించారు. సోమవారం జనగామ పట్టణంలోని వీవర్స్ కాలనీలో గల గోదాంను సందర్శించి పాఠ్యపుస్తకాలు జనగామ కేంద్రం నుండి మండలకేంద్రాలకు పంపిణీ చేశారు. జిల్లాకు 2,14,460 రావాల్సి ఉండగా, ఇప్పటివరకు 1,45,742 వచ్చాయని, సోమవారం జనగామ మండలానికి 10510 పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మిగతా మండలాలకు రేపు పంపిణీ పూర్తి చేస్తామని డీఈవో తెలిపారు. అలాగే జనగామ మండలంలో గల ప్రభుత్వ పాఠశాలలకు 32,938 నోటు పుస్తకాలు అందించామని, అలాగే మిగతా మండలాలకు నోటు పుస్తకాలు త్వరలో అందిస్తామని తెలిపారు. పాఠ్యపుస్తకాల మేనేజర్ సంపత్, ఎంఈవో శంకర్‌రెడ్డి, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*రఘునాథపల్లి, మే 5 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామ మాజీ సర్పంచ్ ముప్పిడి యాదగిరి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో విషయం తెలుసుకున్న స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి యాదగిరి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, నామల బుచ్చయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వలసదాలను గుర్తించి వెంటనే పంపివేయాలి

*రఘునాథపల్లి, మే 5 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ రోహింగ్యా వలసదారులను వెంటనే వారిదేశాలకు పంపించాలని బీజేపీ మండల అధ్యక్షులు పుప్పాల వేణు కుమార్ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శరత్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మంద వెంకటేశం యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ద్యావర రాజు, మండల ప్రధాన కార్యదర్శి దైతల రంజిత్, సీనియర్ నాయకులు వల్లపు తిరుమల్ ప్రసాద్, లెక్కల దామోదర్ రెడ్డి, యామంకి కొమురెల్లి, ఆకుల రామచంద్రం, ఉడుత రంజిత్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తోట మహేష్, నీలారపు సంపత్, బాల్నే బిక్షపతి, నీరటి రమేష్, కట్ట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వలసదారులను వెంటనే పంపించండి

**-బీజేపీ జిల్లా కార్యదర్శి ధరావత్ రాజు**

*రఘునాథపల్లి, మే 5 ప్రభాతవార్త :*

తెలంగాణలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్‌కు చెందిన వ్యక్తులను రోహింగ్యాలను తక్షణం భారత్ నుంచి తిరిగి పంపించాలని బిజెపి జిల్లా కార్యదర్శి ధరావత్ రాజు డిమాండ్‌చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కలకుంట్ల వెంకట రామానుజాచార్యులకు సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ అక్రమంగా దేశంలోకి చొరబడి ధ్రువపత్రాలు పొంది అనేక సంక్షేమ పథకాలు పొందుతూ దేశంలో అరాచకాలు సృష్టిస్తూ దేశ భద్రతకు ప్రశ్నార్థకంగా మారారని అన్నారు. పాలకులు అధికారులు తక్షణ చర్యలు చేపట్టి వారిని గుర్తించి తిరిగి పంపించాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు. ఆయన వెంట మెతుకు సిద్ధులు, అవినాష్, చలం, శంకర్, సుధాకర్, గంగం గాల్‌రెడ్డి, పాతూర్ నారాయణరెడ్డి, వైద్యం సుధాకర్ తదితరులు ఉన్నారు.



## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్ష

**- కాంగ్రెస్ విస్తృతస్థాయి సన్నాహక సమావేశం**

*పాలకుర్తి, మే 5 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలోని బృందావనం గార్డెన్‌లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంస్థాగత నిర్మాణ సన్నాహక విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. వరంగల్, జనగాం, మహబూబాబాద్ జిల్లాల నుండి కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై సమీక్ష జరిపి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ విజయాన్ని సాధించేందుకు మార్గదర్శకత్వం ఇవ్వడమే లక్ష్యంగా సమావేశం నిర్వహించారు. ఎంపీ కడియం కావ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, జిల్లాల అబ్జర్వర్లు అమర్ అలీఖాన్, మేడి రవిచంద్ర, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బైకినీ లింగం యాదవ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలపడాలంటే ప్రతీఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించేందుకు మేమందరం కలిసికట్టుగా పని చేయాలని ఆకాంక్షించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

*రఘునాథపల్లి, మే 5 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామ మాజీ సర్పంచ్ ముప్పిడి యాదగిరి రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సోమవారం యాదగిరి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ ఎర్రోళ్ల కుమార్ గౌడ్. మండల కోఆర్డినేటర్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, మాజీ ఎంపీటీసీ, సీనియర్ నాయకురాలు ధోనికల రమాదేవి, గ్రామశాఖ అధ్యక్షులు తోటకూరి సదానందం, మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ ప్రతినిధులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జయముఖి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**-150 చెట్లు ధ్వంసం**

**-మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్**

*నర్సంపేట, మే 5, ప్రభాతవార్త*



గీత కార్మికుల ఉపాధిపై దెబ్బకొట్టి దాదాపు 150 తాటి చెట్ల వనాన్ని ధ్వంసం చేసిన జయముఖి కళాశాల యాజమాన్యంపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని గౌడ సంఘం సభ్యులు, మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముగ్దుంపురం గ్రామ శివారుకు ఉన్న జయముఖి కాలేజ్ ఆవరణంలో ఉన్న తాటి వనంలోని తాటి చెట్లను ఎన్నో సంవత్సరాలుగా ముగ్దుంపురం గీత కార్మికులు కల్లు గీసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. గౌడ సంఘానికి తెలియజేయకుండా వారికి ఇష్టం వచ్చినట్లు దౌర్జన్యంగా దాదాపు 150పై చిలుకు పెద్ద పెద్ద తాటి చెట్లను బొత్తలను జెసిబిలు, కూలీల సహాయంతో నరికించి దగ్ధం చేయించారు. అనంతరం గౌడ సంఘం సభ్యులు జయముఖి కాలేజ్ యాజమాన్యాన్ని వివరణ అడగగా మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అని దురుసుగా సమాధానం చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. కళాశాల యాజమాన్యంపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ



ఎక్సైజ్ పోలీస్ అధికారులకు పిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఆర్థికంగా నష్టపోయిన జీవనోపాధి కోల్పోయిన గౌడ కులస్తులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు కోరారు.




## వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*చెన్నారావుపేట, మే 5, ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణా శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఇవో బైరి సరళ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం 15 రోజుల పాటు కొనసాగే వేసవి శిక్షణా శిబిరం సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఇవో మాట్లాడుతూ వేసవికాలంలో సమయాన్ని వృదా చేసేకంటే విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొనాలన్నారు. తద్వారా శారీరక మానసిక వికాసం పెంపొంది విజ్ఞాన వంతులు అవుతారన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో లేని సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నాయన్నారు. ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు ఆరు నుండి 9వ తరగతి విద్యార్థులకు ఈ శిబిరాలు ఉంటాయన్నారు. ఆటలు, నృత్యం, చిత్రలేఖనం, క్రాఫ్ట్ స్పోకెన్ ఇంగ్లీష్ సైన్స్ వంటి వివిధ రంగాలలో శిక్షన ఇవ్వడమే గాక విద్యార్థులకు పౌష్టికాహారంగా స్నాక్స్‌ను కూడా అందిస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి సభ్యులు కళాం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు బాషుమియా, పరికి మధూకర్, ప్రైమరి పాఠశాల హెచ్ఎం సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సునీత, శశిధర్, మొగిళి, సతీష్‌కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వలుసదారులను దేశం నుండి తరిమికొట్టాలి

*చెన్నారావుపేట, మే 5, ప్రభాతవార్త*



ఎలాంటి అనుమతి లేకుండా దేశంలో చొరబడిన విదేశీ అక్రమ వలుసదారులను తరిమికొట్టాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు దామెరుప్పుల రాజశేఖర్ అన్నారు. ఈ మేరకు జిల్లా కమిటి ఆదేశాలతో సోమవారం రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో పాకిస్థాన్ బంగ్లాదేశ్‌లకు చెందిన కొంత మంది దేశ ద్రోహులు ఉన్నారన్నారు. అలాంటి వారితో దేశ సమగ్రత శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందన్నారు. ఇలాంటి వారు ఎక్కడ ఉన్న గుర్తించి తరిమి వేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు కీసరి సాంబరాజు, మురహరి విజయ్, జిల్లా కౌన్సిలర్ దుంకుదవ్వ రంజిత్, యువ మోర్చ మండల అధ్యక్షుడు కోరె రాకేష్, బీసీ మోర్చా అధ్యక్షుడు వీరమల్ల మహేందర్, చంద్రమౌళి, కోరె మల్లయ్య, ఎండి.అమీర్‌ఖాన్, సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, మామిడాల రమేష్, ఉప్పలయ్య, అజయ్, రాజశేఖర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శులుగా ఇద్దరి నియామకం

*చెన్నారావుపేట, మే 5, ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా ఇద్దరిని నియమించడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షుడు దామెరుప్పుల రాజశేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు దుంకుదువ్వ రంజిత్‌లు తెలిపారు. కోనాపురం గ్రామానికి చెందిన కీసరి సాంబరాజు అలాగే అమీనాబాద్ గ్రామానికి చెందిన మురహరి విజయ్‌కుమార్‌లు నూతనంగా నియమించడం జరిగిందన్నారు. కాగా జిల్లా కమిటి అధ్యక్షులు గంట రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డిల ఆదేశాల మేరకు వీరిని నియమించడం జరిగిందన్నారు. కాగా నూతనంగా నియమితులైన వారిరువురు జిల్లా, డివిజన్, మండల బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని కేంద్రంలోని నరేనంరదమోడి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లామన్నారు. గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేస్తామన్నారు.



## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

*దుగ్గొండి, మే 5, ప్రభాతవార్త*



బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రంలో దుగ్గొండి హైస్కూల్ ఆధ్వర్యంలో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటే ఉచిత విద్య, మద్యాహ్న భోజనం, రవాణా సౌకర్యం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందేవిధంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు అహ్మెద్, పిడి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

**-బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**

*నర్సంపేట, మే 5, ప్రభాతవార్త*



దేశవ్యాప్తంగా ఉన్న అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని వారందరికి లేబర్ శాఖ ద్వారా సంక్షేమ పథకాలు అందజేయాలని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. సోమవారం ఐస్‌క్రీమ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం యూనియన్ అధ్యక్షుడు కొమురయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ దేశంలో నాలుగున్నర కోట్ల మంది కార్మికులు రోజువారిగా పనులు చేసుకుంటూ కార్మిక చట్టాల అమలుకు దూరంగా ఉంటున్నారని వారందరికి సంక్షేమ పథకాలు అందాలంటే పార్లమెంట్‌లో సమగ్ర బిల్లు పెట్టి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా చట్ట సవరణలు చేయడాన్ని నిరసిస్తూ ఈ నెల 20న దేశవ్యాప్తంగా అసంఘటిత కార్మికులు సమ్మె చేయబోతున్నారని ఆ సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

**-నూతన కార్యవర్గం ఎన్నిక.....**

అధ్యక్షులుగా చెరుపల్లి కొమురయ్య, కార్యదర్శిగా ఎండి అజీమ్, ఉపాధ్యక్షులుగా సలేంద్ర చేరాలు, కోశాధికారిగా గుండు స్వామి, కమిటీ సభ్యులుగా అన్నెబోయిన రాజు, జీ.సారయ్య, రాజు, మహేందర్, నర్సయ్య, శ్రీను, భద్రు, పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలంటూ కళాకారుల ప్రదర్శన

*చెన్నారావుపేట, మే 5, ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల్లోనే తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలంటూ మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కళాకారులు సోమవారం ప్రదర్శన నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సంస్కృతిక సారథి బృందం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య మెరుగైన వసతులు అందుబాటులో ఉన్నాయని వారు పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాటశాలలు కొనసాగుతున్నందున ప్రజలు వినియోగించుకోవాలని వారు సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో ఎంఇవో సరళ, పాఠశాల హెచ్ఎం జయలు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీమ్ లీడర్ నెల్లుట్ల సుమన్, కళాకారులు తాళ్లసునిల్, యోచన, గాదెపాక బాబు, పడిదెం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మృతిచెందిన కుటుంబాన్ని సందర్శించిన వైద్య బృందం

*దుగ్గొండి, మే 5, ప్రభాతవార్త*

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన గద్దెల నర్సయ్య వడదెబ్బతో ఆదివారం మృతిచెందారు. సోమవారం దుగ్గొండి ప్రాథమిక వైద్య బృందం సోమవారం సందర్శించి మృతుని కుటుంబాన్ని ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుని కుటుంబ నివేదికను ప్రభుత్వానికి అందేవిధంగా విధంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్, డా.రాకేష్, హెచ్ఈవో సాంబయ్య, ఏఎన్ఎం బుజ్జమ్మ, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య ఆశాలు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మార్క్స్ జయంతి వేడుకలు

*భూపాలపల్లి, మే 05, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని స్థానిక రావి నారాయణరెడ్డి భవన్ లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ 207వ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోటపలుకుల రమేష్, సోతుకు ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ మార్క్స్ 1818 మే 5వ తేదీనా జర్మని లో జన్మించి అనేక ఇబ్బందులను ఎదుర్కొని ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థను ఏ విధంగా ఎదురుకోవాలని, శ్రామిక కార్మిక వర్గని ఏ విధంగా కాపాడుకోవాలని మార్క్స్ సిద్ధాంతం ద్వారా ప్రపంచానికి అందించిన గొప్ప మేధావి అని కొనియాడారు. ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలు, సోషలిస్టు పార్టీలు మార్క్స్ సిద్ధాంతం మీద ఆధారపడి నడుస్తుందని తెలిపారు. మార్చ్ సిద్ధాంతాన్ని మించిన సిద్ధాంతం లేదని అన్నారు. అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సంఘాల నాయకులతో కలిసి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు ఆర్పించారు. కారల్ మార్క్స్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు క్యాతరాజుసతీష్, కోరిమి సుగుణ, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, పొనగంటి లావణ్య, బీమానాధుని సత్యనారాయణ, యాకుబ్ పాషా, రవీందర్, రాములు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-ప్రజావాణిలో 52 దరఖాస్తుల స్వీకరణ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



సమస్య పరిష్కారం కోరుతూ ప్రజావాణికి వచ్చిన ప్రజల దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..ప్రజావాణిలో 52 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అట్టి సమస్యలు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని అధికారులు జాప్యం చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్షి   ్మ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దారి లేక నిలిచిన ధాన్యం కొనుగోళ్లు

*మల్హార్ రావు,మే 5, ప్రభాతవార్త*



మండలం లోని కొయ్యూరు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తాడిచర్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించే పది రోజులు గడుస్తున్న కొనుగోలు మాత్రం మొదలు పెట్టలేదు. అకాల వర్షంతో ఆరు కాలాలు కష్టపడి పండించిన పంట ఎండకు ఎండి వానకు తడిసే పరిస్థితి కొనుగోలు కేంద్రంలో కనిపిస్తుంది.అయితే దీనికి గల కారణం కొనుగోలు కేంద్రాల్లోకి లారీలు వెళ్లే దారి లేదని తెలుస్తుంది. అంతకు ముందు ఉన్న దారి తమదంటూ ప్రైవేటు వ్యక్తులు దారికి అడ్డంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.దీంతో కొనుగోలు కేంద్రాల్లోకి లారీ వెళ్లే దారి లేక కొనుగోలు నిలిచిపోయినట్టు తెలుస్తుంది.ఇప్పటికైనా అధికారులు ,ప్రజా ప్రతినిధులు స్పందించి కొనుగోలు కేంద్రం లోకి లారీలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## మోటివేషన్ స్పీకర్ అండ్ ట్రైనర్ సర్టిఫికెట్ పొందిన చంద్రమౌళి

*కాటారం, మే 5, ప్రభాతవార్త*



ఇంఫాక్ట్ ఇంటర్ నేషనల్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా సర్టిఫైడ్ మోటివేషనల్ స్పీకర్ అండ్ ట్రైనర్ సర్టిఫికెట్‌ను కండక్టర్ వేల్పుల చంద్రమౌళి అందుకున్నట్లు తెలిపారు. ఇంఫాక్ట్ పౌండేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లో గల మినర్వా హోటల్‌లో ఈనెల 3నుండి 4వరకు ట్రైన్ ద ట్రైనర్ వర్క్‌షాప్ అనే శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అవసరమైన అన్ని ఫార్మాలిటీలు, విధానాలు, అనుసరించాల్సిన ప్రాక్టీసులను కండక్టర్ చంద్రమౌళి విజయవంతంగా పూర్తి చేసినట్లు గుర్తించి సర్టిఫికెట్‌ను అందిస్తున్నట్లు గంప నాగేశ్వరరావు తెలిపినట్లు పేర్కొన్నారు. ఇంఫాక్ట్ సంస్థ నిర్వహించిన అన్ని ఫార్మాట్లలో ప్రత్యేక ప్రతిభ కనబరిచినందుకు ప్రత్యేకంగా అభినందించారు. ఇంఫాక్ట్ ఫౌండేషన్ నుంచి శిక్షణ పొందిన మోటివేషనల్ స్పీకర్ అండ్ ట్రైనర్‌లు వారియొక్క జ్ఞానం, నైపుణ్యం, సానుకూల ధృక్పథం ద్వారా వారు విద్యార్థులు, యువతను ప్రేరేపించగలరని అన్నారు. సమాజంపై మంచి ప్రభావాన్ని చూపుతారనే నమ్మకాన్ని సొసైటీలో శిక్షణ పొందిన ట్రైనర్ కల్పించాలని అన్నారు. ఈసందర్భంగా కండక్టర్ వేల్పుల చంద్రమౌళిని సంస్థ ఉద్యోగులు, మిత్రులు, పలువురు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నమ్మినోళ్లను నట్టేట ముంచిన మంథని ఎమ్మెల్యే

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

*కాళేశ్వరం, మే 5, ప్రభాతవార్త*

మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా మేలు చేస్తాడని నమ్మిన ప్రజలను నట్టేట ముంచిన చరిత్ర మంథని ఎమ్మెల్యేదని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు వాస్తవాలపై చర్చా కార్యక్రమానికి ఆయన అధ్యక్షతన వహించి మాట్లాడడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బెల్ట్‌షాప్‌లను తొలగిస్తామని, నాలుగు వేల ఫించన్, మహిళలకు రూ.2500, కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాహకులకు పరిహారం ఇప్పించేలా మానీఫెస్టో తయారు చేసి అమలు చేస్తామని ప్రజలను నమ్మించి వంచించాడన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు, అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలా ఉంటుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. సాగునీటికి కొదువ లేకుండా బీడు భూములను సస్యశ్యామలం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బరాజ్‌లో ఒక్క పిల్లర్ కుంగితే దాన్ని సాకుగా చూపి ఈ ప్రాంతంలోని పంటలను ఎండబెడుతున్నారని ఆయన అన్నారు. నిత్యం ముఖ్యమంత్రి పక్కనే కూర్చుంటూ మంత్రి ఏం చెప్పినా చేస్తానని సీఎం చెప్తున్నా ఈ నియోజకవర్గ ప్రజల సమస్యలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. కేవలం ఓట్ల కోసమే మంథని నియోజకవర్గ ప్రజల వాడుకుంటున్నాడని ఆయన ఆరోపించారు. చిన్నకాళేశ్వరం పూర్తి చేస్తామని చెప్పి ఈనాడు పంటలు సాగు చేసే భూములను లాక్కుని కాలువలు తవ్వుతున్నారని, మంచి దిగుబడి ఇచ్చే పంటలను కాదని తాము పంటలు సాగు చేసుకోవాలంటూ పోలీసులతో హుకూం జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. చిన్న కాళేశ్వరం భూసేకరణ ఆపివేసి గ్రామసభల ద్వారా పరిశీలన చేసి పనులు చేయాలని ఆయన హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారం పై ప్రజలు గమనించి ఆలోచన చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండలి బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసుధనాచారీ, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, నడిపెల్లి దివాకర్ రావు, కోరుకంటీ చందర్, దుర్గం చిన్నయ్య మాజీ జడ్పీ చైర్‌ఫర్సన్‌లు దావ వసంత, జక్కు శ్రీ హర్షిణీ-రాకేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.






## టీబీజీకేఎస్ కార్యాలయం ముందు చలివేంద్రం ఏర్పాటు

*భూపాలపల్లి, మే 05, ప్రభాతవా*




కార్మికపక్షపాతి పేదల పెన్నిధి, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ బడితెల సమ్మయ్య ఆధ్వర్యంలో పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా అభివృద్ధి ప్రదాత వెంకటరమణ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వేసవి కాలం ను దృష్టిలో పెట్టుకొని ప్రయానికులకు, పట్టణ ప్రజలకు దాహం తీర్చేందుకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం జయశంకర్ భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ కార్యాలయం ముందు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్, టిఆర్ఎస్ నాయకులు సిద్దు, కేంద్ర కమిటీ నాయకులు దేవర కొండ మధు, బ్రాంచ్ కార్యదర్శి బి కుమార్, కేటీకే 6 పిట్ సెక్రటరీ సురేష్, కేటీకే 5 పిట్ సెక్రెటరీ నరేష్ నేత, నరేందర్, రమేష్, త్రివేద్, కిషన్, కార్మికులు, టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర పుట్టిన రోజు వేడుకలు

*భూపాలపల్లి, మే 05, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని టిఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిండు నూరేళ్ళు ప్రజా సేవలో, ప్రజా క్షేత్రంలో ప్రజల పక్షాన పనిచేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పిన్ రెడ్డి రాజిరెడ్డి, కటకం జనార్ధన్, మాజీ కౌన్సిలర్లు మేకల రజిత మల్లేష్, దార పూలమ్మ, శితిదిలీ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, పట్టణ యూత్ బుర్ర రాజు, తెలంగాణ జాగృతి అధ్యక్షులు మాడ హరీష్ రెడ్డి నాయకులు సెగ్గం సిద్దు బిబి చారి డాక్టర్ బాలరాజు, కట్ల పూర్ణ చందర్, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన ఎమ్మెల్యే

*భూపాలపల్లి, మే 05, ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కె రామకృష్ణారావును సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గంట సత్య నారాయణరావు మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులోని సెక్రటేరియట్లో సి ఎస్ ను గౌరవపూర్వకంగా కలిసి వాళ్ళ అంశాలను చర్చించారు.

# ఎక్కడ పనిచేస్తే అక్కడ ప్లాట్

**-మూడుప్రాంతాల్లో జర్నలిస్టు కోటాలో స్థలం పొందిన ఒ విలేఖరి**

**-ప్రభుత్వాన్ని తప్పుదోవ పిట్టించిన విలేఖరిపై చర్యలు తీసుకోవాలి**




*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:* జర్నలిస్టు పేరుతో వివిధ ప్రాంతాల్లో పనిచేసి ఆయా ప్రాంతాల్లో జర్నలిస్టు కోటాలో ప్రభుత్వ స్థలాలు పొందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కలెక్టర్ కార్యాలయానికి ఇచ్చిన పిర్యాదులో అయోధ్యరాములు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలానికి చెందిన ప్రముఖ దినపత్రిక విలేఖరి ఈరగాని బిక్షం నర్సింహులపేట మండలంలో ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాల్లో సర్వే నెంబర్ 1219లో 180చదరపు గజాల స్థలాన్ని పొందాడన్నారు. అదేవిధంగా అక్కడి నుండి సిద్ధిపేటలో విలేఖరిగా పనిచేసిన సమయంలో అక్కడ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాల్లో సర్వే నెంబర్ 1301లో 220చదరపు గజాల స్థలాన్ని పొందాడన్నారు. ఆ తర్వాత అక్కడి నుండి మహబూబాబాద్ జిల్లాలో విలేఖరిగా పనిచేస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాల్లో సర్వే నెంబర్ 255/1లో 120గజాల స్థలాన్ని కూడా పొందడం జరిగిందన్నారు. ఇదే క్రమంలో 2023లో జర్నలిస్టులకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించగా అందులో అయెద్య రాములు అనే జర్నలిస్టుకు సీరియల్ నెంబర్ 40ని కేటాయించగా అట్టి ప్లాట్‌ను తిరిగి బిక్షంకి ఇప్పించాలనే నెపంతో కెమెరామెన్‌గా పనిచేస్తున్న ఫొటో జర్నలిస్టు అయోధ్య రాములు పేరును తీయించి ఈరగాని బిక్షం పేరును ఖరారు చేశారని ఆరోపించారు. దీంతో అయోధ్య రాములు ఇదేంటని సదరు రిపోర్టర్ బిక్షంను అడుగగా నాకు కలెక్టర్ స్థలానికి సంబందించిన లేటర్ ఇచ్చారు నీవు ఏం చేస్తావో చేసుకో, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని నిర్లక్ష్యంగా సమాదానం చెప్పాడని అయోధ్యరాములు తెలిపారు. ఇట్టి విషయంపై న్యాయం కోసం హైకోర్టును కూడా ఆశ్రయించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తున్న సదరు రిపోర్టర్ బిక్షంపై చీటింగ్ కేసు నమోదు చేసి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోని నాకు న్యాయం చేయాలని రిపోర్టర్ అయోద్యరాములు జిల్లా అధికారులను వేడుకుంటున్నారు.

**-తహశీల్దార్ భగవాన్‌రెడ్డి వివరణ:** ఇట్టి విషయంపై తహశీల్దారును వివరణ కోరగా గత జిల్లా కలెక్టర్ నుండి జర్నలిస్టులకు ఇచ్చిన స్థలంలో బిక్షంకు సంబందించిన ఎటువంటి లేటర్ రాలేదని తెలిపారు.

# అర్హులకే ఇంధిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

*గార్ల, మే5 ప్రభాతవార్త:* ఇండ్లు లేని నిరుపేదలైన అర్హులకు మాత్రమే ఇంధిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి మండల కార్యదర్శి గుగులోత్ సక్రు డిమాండ్ చేశారు. న్యూడెమక్రసి మండల పార్టి ఆద్వర్యంలో సోమవారం ఎంపిడిఓ మంగమ్మకు వినతి పత్రం అందించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇంధిరమ్మ కమిటిలు పార్టికార్యకర్తలకే ఇండ్లు మంజూరుకు జాబితా తయారు చేశారని, అర్హులను పక్కనపెట్టి



అనర్హులకే ఇండ్లు మంజూరు చేయాలని చూడటం సరికాదన్నారు. మండలంలో ప్రతి గ్రామపంచాయితీలో గ్రామసభల ద్వారానే అర్ములైన లబ్దిదారులను ఎంపిక చేయాలని, అలా చేయకుండా పార్టికి చెందిన, ధనికులకు మంజూరు చేయడానికి మొగ్గు చూపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలకు కాకుండా అనర్హులకు ఇంధిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని చూస్తే పెద్ద ఎత్తున ఆందోళనలను చేపడుతామని ఆయన హెచ్చరించారు. న్యూడెమక్రసి మండల నాయకులు వాంకుడోత్ సక్రు, ఇస్లావత్ భద్రాజి, మాధవరావు, పిఓడబ్ల్యూ నాయకురాలు రాధ, భద్రి, రమా, నాయకులు వెంకన్న, తదితరులున్నారు.

# మంచినీటి సరఫరాకు శాశ్వత పరిష్కారం చూపండి

**-నీటిసరఫరా సక్రమంగా లేక నీటికటకటతో అల్లాడుతున్న గ్రామస్తులు**

*గార్ల, మే5 ప్రభాతవార్త:* మంచినీటి సరఫరా నిలిచిపోవడంతో అల్లాడుతున్నారని గ్రామానికి మంచినీటి సరఫరాకు వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని పినిరెడ్డిగూడెం గ్రామస్తులు డిమాండ్ చేశారు. గత కొన్నిరోజులుగా నీటిసరఫరా నిలిచిపోవడంతో సోమవారం మంచినీటిని సరఫరా చేయాలని మహిళలు, గ్రామస్తులు ఖాళీబిందెలతో రొడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామంలో గతంలో గ్రామంలో ఉన్న ఒకేఒక్క మంచినీటి బావిలోని నీటిని మోటార్ల ద్వారా తండా, కాలనీ, గ్రామానికి సరఫరా చేయడం జరిగిందన్నారు.



మోటార్లు రిపేరుకు రావడంతో ఉన్న ఒక్క మోటారుతో గ్రామం మొత్తానికి నీటిని సరఫరా చేయలేక పోతున్నారని, అందులోను గ్రామపంచాయితీ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించక వారి స్వంతపనులను చేసుకుంటు విధులను నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోయారు. మిషన్‌భగీరథ నీటిని ట్యాంకుకు ఎక్కించి అందించకుండా, ఇటు బావి ద్వారా నీటిని సక్రమంగా సరఫరా చేయకపోవడంతో నీటి కటకటతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీరుసరఫరా సక్రమంగా లేకపోవడంతో అనేక దఫాలుగా పంచాయితీ కార్యదర్శికి వినతి చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆరోపించారు. గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా మంచినీటిని సక్రమంగా సరఫరా చేయాలని గ్రామస్తులు కోరారు. లేనిపక్షంలో మండల, జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు తొండ కనకమ్మ, బండ్ల వెంకటమ్మ, మేకపోతుల రాజా, సిహెచ్ ఉమా, రమాదేవి, నాగలక్ష్మీ, పోలంపల్లి ఉపేంద్ర, కట్ల లక్ష్మమ్మ, పూనెం లలితమ్మ, పూనెం యశోద, పరిణయం లక్ష్మీ, మోకాల యశోద, తాటి పిచ్చమ్మ, జలగం సురాంబా, పూనెం నాగమణి, సుధా, ఎల్లమ్మ, ఆదిలక్ష్మీ, పోలంపల్లి ఎల్లయ్య, కె. ఉప్పలయ్య, సురేష్, బూర్ల కొండల్‌రావు, సాగర్, వీరేషం, పూనెం నాగేశ్వరరావు, తదితరులున్నారు.

# వడదెబ్బ తగలకుండా తగుజాగ్రత్తలు పాటించాలి

*గార్ల, మే5 ప్రభాతవార్త:* వేసవికాలంలో ఎంవేడిమి ఉండటంతో వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన అక్కి పార్వతి(51) ఉపాధిహామీ పనులకు వెళ్ళి వడదెబ్బకు తగిలి అస్వస్థతకు గురై మృతిచెందినట్లు అందిన సమాచారం మేరకు తహశీల్దార్ శారధ, ఎస్సై షేక్ రియాజ్‌పాష, రెవిన్యూ సిబ్బంది స్వప్న, ఆద్వర్యంలో మృతదేహాన్ని సందర్శించి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను, బంధువులను అడిగి తెలుసుకోవడం జరిగిందని, అనంతరం మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని సూచిరారు. ఎండల వేడిమి ఎక్కువ ఉండటంతో నిత్యం పనులకు వెళ్ళే ప్రతిఒక్కరు తగిన జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని సూచించారు. వైద్యసిబ్బంది, తదితరులున్నారు.

## మహబూబాబాద్ వార్త



# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

**-డోర్నకల్ కాంగ్రెస్ పరిశీలకులు నాగేశ్వరరావు**

*మరిపెడ,మే5,ప్రభాతవార్త:*



డోర్నకల్ నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు పోట్ల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహాక సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పార్టీ కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటామని కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేసి ముందుకు వెళ్లాలన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీని మరీంత బలోపేతం చేయాలన్నారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన కార్యకర్తలే పార్టీకి పునాధి అన్నారు. అనంతరం నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ పుట్టినరోజు, అదేవిధంగా వారి దంపతులు వివాహ రోజు అయినందు భారీ కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి ప్రమీల, పార్టీ జిల్లా అధ్యక్షుడు జిన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, అంబటి వెంకటరెడ్డి, రవళిరెడ్డి, వంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, రఘువీరారెడ్డి, తాజుద్దీన్, అప్జల్, ఐలమల్లు, బట్టునాయక్, నియోజకవర్గంలోని ఏడు మండలాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10లోగా పుష్కర పనులను పూర్తి చేయాలి..

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-పుష్కరాలను విజయవంతం చేసేందుకు ముమ్మర ఏర్పాట్లు**

**-కాళేశ్వరంలో పుష్కర అభివృద్ధి పనుల పరిశీలన**

*కాళేశ్వరం, మే 5, ప్రభాతవార్త*

సరస్వతి పుష్కరాలు విజయవంతంగా నిర్వహించేందుకు కాళేశ్వరం లో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం కాళేశ్వరంలో విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం ఏర్పాటు, శాశ్వత మరియు తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణం, టెంట్ సిటీ, ఫుడ్ కోర్టు, ఎగ్జిబిషన్, స్టాళ్ల ఏర్పాటు పనులను అధికారులతో కలిసి ఆయన పనులను పరిశీలించారు. ఈ నెల 15వ తేదీ నుండి 26వ తేదీ వరకు జరుగనున్న సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పనకు చేపట్టిన పనులు ఈ నెల 10వ తేదీ వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుండి సరస్వతి తల్లి విగ్రహం ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. విఐపి ఘాట్ వద్ద తోరణ నిర్మాణ పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. సరస్వతీ ఘాట్, గోదావరి ఘాట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. టెంట్ సిటీ, ఫుడ్ కోర్టు, ఎగ్జిబిషన్, స్టాళ్ల ఏర్పాటు పనులు ప్రారంభించాలని స్పష్టం చేశారు. మంచినీరు, భక్తులు బట్టలు మార్చు గదులు, గోదావరి హారతి పనులు టైం లో పూర్తి చేయాలని ఆదేశించారు. తాత్కాలిక రహదారి నిర్మాణం జరుగుతుందని, నీళ్లు, బుల్డోజర్ ద్వారా చదును చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, దేవాదాయ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, డిపిఓ వీరభద్రయ్య, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఆర్టీసీ డిఎం ఇందు, కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, దేవాలయ ఈఓ ఎస్.మహేష్, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల్లో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు

నర్సింహులపేట,మే 5,(ప్రభాతవార్త)



ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అందించే సంక్షేపథకాల్లో అధికారులు ప్రజా ప్రతినిధులు అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జిలకర రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ ప్ డాక్టర్ రామచంద్రనాయక్ జన్మదిన వేడుకలు సందర్భంగా మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేకును కట్ చేసి అనంతరం పండ్లు పంపిణీ చేసి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత పది సంవత్సరాల అరాచక పాలనలో విసుకు చెంది కాంగ్రెస్ పార్టీ అధికారులకు వస్తే నిరుపేదలైన మాకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారం తీసుకురావడం జరిగిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరిగింది అన్నారు మంజూరు చేసిన ఇండ్లల్లో కొన్ని గ్రామాలలో లబ్ధిదారుల నుండి ఇల్లు సాంక్షన్ కోసం డబ్బులు అడుగుతున్నారని ఇలాంటి అక్రమాలకు అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ వసూలు చేశారని ప్రజలు ఫిర్యాదు చేస్తే ఎంతటి వారినైనా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాస రోజు రాజశేఖర్ ఎస్సీ మైనార్టీ సంఘం నాయకులు ఏకే ఖాన్ దసురు నాయక్ అలవాల శ్రీనివాస్ షేరు రామకృష్ణ యూత్ మండల అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్ ఒరుగంటి శ్రీకాంత్ కడుదుల రామకృష్ణ రజనీకాంత్ రెడ్డి చిర్ర సతీష్ చల్ల మధు శ్రీనివాస్ దప్పు కోటి వెంకన్న గుండాల బిక్షం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం దొరికిందని దుష్ప్రచారం చేస్తుండ్రు

**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

కాళేశ్వరం, మే 5, ప్రభాతవార్త




పదహారు నెలల క్రితం వరకు కాళేశ్వరం అంటేనే కేసీఆర్ అని, కేసీఆర్ అంటేనే కాళేశ్వరం ప్రాజెక్టు అనే గొప్ప పేరు ఉన్న క్రమంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రాజెక్టు విషయంలో అవకాశం దొరికిందని అనేక దుష్ప్రచారాలు చేస్తూ ప్రజలను నమ్మించే ప్రయత్నాలు చేశారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై వాస్తవ విషయాలకు దూరంగా అవాస్తవాలను ప్రచారం చేయడం కోసం పనిగట్టుకుని కాంగ్రెస్ సర్కార్ దుష్ప్రచారం చేస్తుందన్నారు. ఇలాంటి అవాస్తవ దుష్ప్రచారాలకు ఎక్కడో ఒకచోట అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద బారీ ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు అని, ఈ ప్రాజెక్టు నిర్మించిన చరిత్ర కేసీఆర్‌దేనని అన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు నీళ్లు అందించామని, నల్గొండ, ఖమ్మం, మెదక్ లాంటి జిల్లాలను కాళేశ్వరం నీళ్లు సస్యశ్యామలం చేశాయని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని, లక్షకోట్లు దోచుకున్నారంటూ తెల్గిగా మాట్లాడుతున్నారని ఆయన వాపోయారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక బాగమైన మేడిగడ్డ బరాజ్‌లోని ఒక పిల్లర్ కుంగిపోయి పక్కనే ఉన్న మరో పిల్లర్‌పై బారం పడిందని, దీంతో మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందంటూ కాంగ్రెస్ ప్రజలను నమ్మించే ప్రయత్నాలు చేశారన్నారు. ప్రాజెక్టును సందర్శించిన ఎన్‌డీఎస్‌ఏ ఏడాది తర్వాత నివేదిక ఇచ్చిందని, ఈ నివేదికలో పిల్లర్‌లకు మరమ్మత్తులు చేసి నీళ్లను ఆపవచ్చని పేర్కొందని, ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని చెప్పలేదన్నారు. చిన్న సమస్యను బూతద్దంలో పెట్టి చూపించి ప్రజలను నమ్మించే కుట్రలు చేశారని, ఇప్పటికే కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు ఒకసారి మోసపోయారని ఆయన ఈ సందర్బంగా గుర్తు చేశారు. ఇలాంటి దుష్ప్రచారాలను తిప్పికొట్టేలా చర్చా వేదిక ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మండలి బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసుధనాచారి, నీటి పారుదల రంగ నిపుణులు ప్రకాష్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధూకర్, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, నడిపెల్లి దివాకర్ రావు, కోరుకంటి చందర్, దుర్గం చిన్నయ్య మాజీ జడ్పీ చైర్‌పర్సన్‌లు దావ వసంత, జక్కు శ్రీ హర్షిణి-రాకేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యారేజీలు కూలిపోవడం సీఎం ఆశయం

**-నీటిపారుదల రంగ నిపుణులు వి.ప్రకాష్**

కాళేశ్వరం, మే 5, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలోని బ్యారేజీలు కూలిపోవాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం, ఆలోచన, ఆచరణ అని నీటి పారుదల రంగ నిపుణులు వి.ప్రకాష్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బారాజ్ కుంగిపోవడంపై ఎవరికి అనుమానాలు లేకున్నా తనకు మాత్రం అనుమానం ఉందని, అధికారం కోసం ఏదైనా చేసే నైజం సీఎందే అని ఆయన ఆరోపించారు. ఎన్నికలకు ముందే మేడిగడ్డ బరాజ్‌లో పియర్ కుంగిపోవాలా, అందుకు బారీ శబ్దం రావడం ఏంటని ప్రశ్నించారు.అంతేకాకుండా ఎన్‌డీ ఎస్ఏ బృందం వచ్చి పరిశీలన చేసి ఆనాడు ఏం చెప్పారో మళ్లీ 18నెలల తర్వాత అదే చెప్పారని, ఆనాడు ఈనాడు నిపుణులను పెట్టి కారణాలు అన్వేషించాలని నివేదికలో పేర్కొనడం వెనుక ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అయితే ఆనాటి నుంచి ఈనాటి వరకు తెలంగాణపై నీటి విషయంలో వివక్ష కొనసాగుతూనే ఉందన్నారు. 2014వరకు కేవలం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు మాత్రమే ఉండేదని, మేడిగడ్డ నిర్మాణం జరిగే వరకు 500కిలో మీటర్ల గోదావరినదిపై 57ఏండ్లలో ఎందుకు ప్రాజెక్టుకు నిర్మించలేదన్నారు. టీఆర్ఎస్ వచ్చిన తర్వాతనే చంద్రబాబునాయుడు దేవాదుల ప్రాజెక్టును మొదలుపెట్టాడన్నారు. కేవలం ఆంధ్రాప్రాంతానికి నీళ్లు తరలించేందుకే అనేక కుట్రలు జరిగాయని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్ర వచ్చే వరకు సమైక్యపాలనతో ఎక్కడా ఒక్క చెరువు పూడిక తీయకపోవడం సైతం కుట్రనే అని తెలిపారు. మన ప్రాంతంలోని చెరువులు నిండి తెగితేనే ఆంధ్ర ప్రాంతంలోని పంటలకు సాగునీరు అందుతుందనే విషయం ఎవరికి తెలియదన్నారు. 2014వరకు బారీ వర్షాలు కురిస్తే చాలు అనేక చోట్ల చెరువులకు గండ్లు పడ్డాయనే వార్తలు వినే వాళ్లమని ఆయన గుర్తు చేశారు. ఇలా సాగునీటి కోసమే తెలంగాణకు అన్యాయం చేసుకుంటూ వచ్చారని, మళ్లీ ఈనాడు సైతం కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో సైతం అదే కుట్రలు చేస్తున్నారని ఆయన వివరించారు. ఈ సమావేశంలో మండలి బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసుధనాచారి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధూకర్, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, నడిపెల్లి దివాకర్ రావు, కోరుకంటి చందర్, దుర్గం చిన్నయ్య మాజీ జడ్పీ చైర్‌పర్సన్‌లు దావ వసంత, జక్కు శ్రీ హర్షిణి-రాకేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఉద్యమకారుల సమావేశాన్ని విజయవంతం చేయండి

నరసింహులపేట,మే 5, (ప్రభాత వార్త)



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నాడు తెలంగాణ ఉద్యమ చేసిన నాయకుల సమావేశం నేడు శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ఆవరణలో ఏర్పాటు చేసే ఉద్యమకారుల సమావేశానికి నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉద్యమ నాయకుడు సమ్మటు సమ్మె గౌడ్ అన్నారు. శ్రీ పాల్ అంబరీష బానోతులాలు లెనిన్ పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షునిగా సతీష్

నరసింహుల పేట. మే 5, ప్రభాతవార్త



నరసింహుల పేట మండల బిజెపి పార్టీ అధ్యక్షునిగా నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన సూరబోయిన సతీష్ ను నియమించడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లభ వెంకటేశ్వర్లు నియమించడం జరిగిందని సతీష్ తెలిపారు ఈ సందర్బంగా సతీష్ మాట్లాడుతూ తన నియమాకానికి కృషి చేసిన జిల్లా బిజెపి నాయకులకు మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తానని ఆయన అన్నారు.

## పోలీస్ల ఆధ్వర్యంలో చలివెంద్రం

నెల్లికుదురు, మే 5, (ప్రభాత వార్త)



నెల్లికుదురు పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై చిర్ర రమేష్ బాబు ఆధ్వర్యంలో చలివెంద్రాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం మధ్యాహ్నం పోలీసులతో కలిసి చలివెంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాహార్తిని తీర్చేందుకు చలివెంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీసులు, ట్రైని ఎస్సై, సిబ్బంది, తదితరులు వున్నారు.

## ఎస్సి కాలనీలో నీటి సరఫరా పునరుద్ధరన

(ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప)):

మండలం లోని పాలంపేట గ్రామంలో విద్యుత్ సరఫరా సమస్యతో ఎస్సి కాలనీ వాసులకు నీటి సరఫరాకి అంతరాయం ఏర్పడగా ఈ సందర్భంగా సోమవారం ఆర్ డబ్ల్యూ ఎస్ డిఈ సునీత ఎస్సి కాలనీలో సందర్శించారు. పిడబ్ల్యూఎస్ మోటార్ ద్వారా ఎస్సి కాలనీ వాసులకి నీటి సరఫరాను పునరుద్ధరించారు. అంతే కాకుండా మిషన్ భగీరథ నీటిని కూడా సరఫరా చేసి ఇంటింటికి నల్లా కనెక్షన్‌లను కూడా ధ్రువీకరించినట్లు ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా మిషన్ భగీరథ నీటిని నిరంతరం సరఫరా చేయడానికి కావలసిన ప్రణాళికలు రూపొందిస్తామని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ లు ప్రవీణ్, రాధాక్రిష్ణ, ఎంపిఓ శ్రీనివాస్, కార్యదర్శి రేవతి ఉన్నారు.



## సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

గూడూరు, మే 5, ప్రభాతవార్త

విద్యాలయాల్లో ఈ వేసవి సెలవుల్లో నిర్వహించనున్న సమ్మర్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి కోరారు. మండలంలోని బ్రాహ్మణపల్లిలోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో నిర్వహించనున్న సమ్మర్ క్యాంపును



ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించిన డిఇఓ మాట్లాడుతూ విద్యార్థులను చదువుల పట్ల మానసికంగా సిద్ధం చేసేందుకు ఉపయోగ పడే పలు కార్యక్రమాలు ఈ క్యాంపులో నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఉత్సాహక కరమైన, విజ్ఞానవంతమైన కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కళల ప్రదర్శనలు కూడా ఉంటాయన్నారు. ఇదిలా ఉండగా సమ్మర్ క్యాంపులో భాగంగా విద్యార్థులకు పెయింటింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మ్యాథ్స్, బేసిక్ కోడింగ్స్, కంప్యూటర్ స్కిల్స్‌తో పాటు సంగీతం, నృత్యం కూడా నేర్పించడం జరుగుతుందని గురుకులం ప్రత్యేకాధికారి సునిత్ తెలిపారు. గురుకులానికి చెందిన 6 నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుకునే బాలికలందరినీ ఈ సమ్మర్ క్యాంపులో భాగస్వాములను చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని 16 కెజిబివిల నుండి కూడా బాలికలు ఈ క్యాంపుకు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ విజయకుమారి, గురుకులం సిబ్బంది పాల్గొన్నారు.

## నవసమాజం కొరకు పోరాడిన అమరజీవి ఓంకార్

గూడూరు, మే 5, ప్రభాతవార్త

కుల మతాల అసమానతలు లేని నవ సమాజం కొరకు, వర్గ రైతు సమాజం కొరకు అహర్నిశలు పోరాడిన అమరజీవి ఓంకార్ అని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, సహాయ కార్యదర్శి నూకల




ఉపేందర్‌లు అన్నారు. ఆయన శతజయంతి సందర్భంగా ఆయన పోరాటాల స్ఫూర్తితో ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజాపోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి, భుక్తి, విముక్తి కొరకు జరిగిన ఉద్యమంలో ఓంకార్ అమోఘమైన పాత్రను పోషించారన్నారు. భూస్వాముల ఆగడాలపై, వెట్టి చాకిరి నిర్మూలనకై తన తుదిశ్వాస వరకు ఓంకార్ పోరాటం కొనసాగించారన్నారు. ఆయన శతజయంతి ఉత్సవాల సందర్భంగా మచ్ఛాపురం గ్రామం వద్ద ఉన్న భారీ స్థూపం వద్ద ఈనెల 12న నిర్వహిస్తున్న వార్షికోత్సవ సభకు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా బహిరంగసభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో బందెల వీరస్వామి, కటకం బుచ్చిరామయ్య, గుండగాని సత్తయ్య, చంద్రయ్య, సత్యం పాల్గొన్నారు.

## నేటి నుండి హైస్కూల్స్‌లో సమ్మర్ క్యాంపులు

గూడూరు, మే 5, ప్రభాతవార్త

మండలంలోని గూడూరు, అయోధ్యాపురం, పొనుగోడు జడ్‌పి ఉన్నత పాఠశాలల్లో ఈనెల 6 నుండి వేసవి కాలపు శిక్షణా తరగతులు (సమ్మర్ క్యాంపులు) నిర్వహించనున్నట్లు ఎమ్యిఓ రవికుమార్ తెలిపారు. మొత్తం 15 రోజుల పాటు ఈ సమ్మర్ క్యాంపులు కొనసాగుతాయన్నారు. ఈ శిబిరాల్లో విద్యార్థులకు యోగా, క్రీడలు, గణితం, భాషలు, సైన్స్ ప్రయోగాలు, నైతిక విలువలు, పాటలు, నృత్యాల వంటి వాటిలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## అరుణోదయ రామారావు ప్రజా కళాకారులకు స్ఫూర్తి

గూడూరు, మే 5, ప్రభాతవార్త

అరుణోదయ కళాకారుడు రామారావు అమరత్వ స్ఫూర్తితో ప్రజా కళాకారులు ముందుకు సాగాలని అరుణోదయ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం అన్నారు. మండలంలోని జగన్నాయకులగూడెంలో సోమవారం నిర్వహించిన రామారావు ఆరవ స్మారకసభలో ఆయన మాటాడారు. కళ ప్రజల కోసమని



పని చేసిన రామారావు అనేక నిర్బంధాలను ఎదుర్కొని ప్రలోభాలకు లొంగకుండా బెదిరింపులకు భయపడకుండా ప్రజా సాంస్కృతిక రంగంలో పట్టు సాధించి తన తుది శ్వాస వరకు పని చేసారని అన్నారు. అరుణోదయ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా ప్రజా కళాకారులను తీర్చిదిద్దడంలో ఆయన ఎంతో కృషి చేసారన్నారు. శ్రమదోపిడి లేని వ్యవస్థ కోసం ప్రశ్నించే గొంతుకలను తయారు చేసాడన్నారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో కళాకారులు ప్రజల పక్షాన నిలబడి తమ పోరాటాలు కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా రామారావుకు నివాళులర్పించి ఆయన ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఐలయ్య, మురళీకృష్ణ, లింగన్న, అచ్చన్న, పుల్లన్న, వీరభద్రం, భరత్, తిరుపతమ్మ, పద్మ, వెంకన్న, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ భారతదేశ అభివృద్ధి కి కృత్రిమ మేధా ఉపయోగపడాలి

ఎడ్యుకేషన్ కేయూ, మే 5 ప్రభాతవార్త :

"గ్రామీణ భారతదేశ అబివృద్ధికి కృత్రిమ మేధా ఉపయోగపడాలి" అని వరంగల్ కిట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య కే.అశోక్ రెడ్డి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ (కో-ఎడ్యుకేషన్), వరంగల్ నిట్ సహకారం నిర్వహిస్తున్న వారం రోజుల ఆన్లైన్ కార్యశాల ఎ1, మెషిన్ లెర్నింగ్, సెమీకండక్టర్ టెక్నాలజీలలో తాజా పరిశోధన ధోరణులు" శీర్షికతో సోమవారం నుంచి ఈనెల16వ తేదివరకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రమణ అధ్యక్షతన జరుగుతున్న కార్యశాల ప్రారంభ సమావేశం కీలక ఉపన్యాసం చేశారు. వైబ్రోఆర్థ్రోగ్రఫీ (వీఎజి), సిగ్నల్ విశ్లేషణ, ఎంపిరికల్



వేవ్‌లెట్ ట్రాన్స్‌ఫార్మ్ (ఇడబ్ల్యుటీ) వంటి అధునాతన పద్ధతులను వివరించారు. కృత్రిమా మేధా ఆధారిత డయాగ్నస్టిక్స్ ద్వారా కీళ్ల సమస్యలను ముందస్తుగా గుర్తించడంలో కృత్రిమా మేధా సామర్థ్యాన్ని నొక్కి చెప్పారు. ఆచరణాత్మక సామాజిక సవాళ్లను పరిష్కరించడానికి అభి వృద్ధి చెందుతున్న సాంకేతికతలను ఏకీకృతం చేసే చిన్న ప్రధాన ప్రాజె క్టులను ప్రారంభించడంలో విద్యార్థులను చురుకుగా మార్గనిర్దేశం చేయాలని ప్రొఫెసర్ రెడ్డి కార్యశాలలో పాల్గొన్న అధ్యాపకులను కోరారు. పరిశోధన, నూతన ఆవిష్కరణలకు ఈ కార్యశాల వేదిక కావాలన్నారు. ఈ కార్యక్ర మంలో గౌరవ అతిథులుగా ప్రొఫెసర్ శ్రీహరిరావు పత్రి, చీఫ్ ఇన్వెస్టిగేటర్, ఇఐసీటి అకాడమీ, ప్రొఫెసర్ ఎం. సాధానందం, డీన్, ఇంజినీరింగ్ టెక్నాలజీ విభాగం, డాక్టర్.వి.మహేందర్, పాఠ్యప్రణాళిక అధ్యక్షులు, ఈసీఈ విభాగం పాల్గొనగా, సంయోజకులుగా డాక్టర్. ఏక్తా గోయల్, అసోసియేట్ ప్రొఫెసర్, ఎన్ఐటీ వరంగల్, డాక్టర్.ఎం.డి.ఆసిమ్ ఇక్బాల్, అసోసియేట్ ప్రొఫెసర్‌తో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## కేయూ పురుషుల సాఫ్ట్‌బాల్ జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, మే 5 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ పురుషుల సాఫ్ట్‌బాల్ జట్టును ఎంపిక చేసినట్టు క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా విక్రమ సింహపురి యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈజట్టు పాల్గొంటుందని వారు తెలిపారు. క్రీడాకారులకు కేయువిసి ఆచార్య కే.ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అభినందనలు తెలిపారు.






## వేసవి శిక్షణ తరగతులు ప్రారంభించిన ఎంఇవో

పర్వతగిరి, మే 5, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాన్ని మండల విద్యాశాఖ అధికారి గెదె లింగారెడ్డి ప్రారంభించారు. 60మంది విద్యార్థులు హాజరు కాగా కార్యక్రమాన్ని ఉద్దేశించిన ఎంఇవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ వేసవి శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 15 రోజుల పాటు కొనసాగే శిక్షణా శిబిరంలో విద్యార్థులు ఆటపాటలే కాకుండా స్పోకెన్ ఇంగ్లీష్, క్రాఫ్ట్, సంగీతం, వంటి తమకు నచ్చిన అంశంలో శిక్షణ పొందవచ్చునని ఈ శిక్షణకు గాను నలుగురు వాలంటీర్లు నియమించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు తెలిపారు. ప్రతి రోజు 8గంటల నుండి 11 గంటల వరకు సాగే ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులకు స్నాక్స్ అరటిపళ్లు, అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కే.శ్రీధర్, వాలంటీర్ ఉపాధ్యాయులు పిఈటి సురేష్, మహంకాళి, రామస్వామి, తీగల సుప్రజ, గారే జయరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కమిటి ఎన్నిక

పర్వతగిరి, మే 5, ప్రభాతవార్త



మండలంలోని గోపనపల్లిలో అంబేద్కర్ విగ్రహ కమిటిని సోమవారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా జన్ను నర్సయ్య, వైస్ చైర్మన్‌గా మంద రాజేందర్, అధ్యక్షులుగా మంద రవీందర్, ఉపాధ్యక్షులగా బాస్పాక నర్సయ్య, నరుకుడు నవీన్, కొండేటి కుమారస్వామి, కార్యదర్శులుగా జన్ను రాజు, మంద రవి, మంద దేవేందర్, సభ్యులు మంద కనకయ్య, బాస్పాక రాజు, మంద దేవదాస్, మంద రాజబాబు, జన్ను మధుమోహన్, జన్ను బిక్షపతి, జన్ను సతీష్, నరుకుడు మధు, బాస్పాక దేవేందర్‌లను నియమించారు.

## నలబై ఎకరాల మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతి

### -రూ.20లక్షల పంట నష్టపోయిన రైతులు

### -బాధిత రైతులను పరామర్శించిన చల్లా

సంగెం, మే 5, ప్రభాతవార్త

మండలంలోని మొగిళిచర్ల శివరులో ఆదివారం అర్ధరాత్రి సుమారు నలబై ఎకరాల మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతై రూ. 20లక్షల పంట నష్టం వాటిల్లిన సంఘటన నెలకొంది. కాగా సోమవారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నష్టపోయిన పంట క్షేత్రానికి చేరుకొని బాధిత రైతులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రమాదవశాత్తు జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో ఆరుగురి రైతులకు చెందిన మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతైందన్నారు. ఆరుగాలం కష్టపడి చేతికి వచ్చిన పంట కళ్ల ముందే బుగ్గిపాలవుతే ఆ రైతు పరిస్థితి ఎలా ఉంటుందో ప్రభుత్వం ఆలోచించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు చేస్తే నేడు రైతులకు ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు. ఇంద పెద్ద అగ్ని ప్రమాదం జరిగితే ఇంత వరకు వ్యవసాయ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించలేదని, రైతులు వాపోతున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఇలాంటి సంఘటనలకు తావులేదని అన్నారు. రైతులు పండించిన పంట చివరి గింజ వరకు కొనుగోలు చేసిన ఘతన బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కల్లుతెరిచి అగ్ని ప్రమాదంలో కాలిపోయిన మొక్కజొన్న పంటల వివరాలను సూకరించి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగెం మాజీ జడ్పిటిసి గూడ సుదర్శన్‌రెడ్డి, సంగెం, గీసుగొండ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జన్యు లోపంతో బాధపడుతున్న చిన్నారి

**దుఃఖంలో తల్లిదండ్రులు**

**దాతల కోసం ఎదురుచూపు**

**వైద్యం కోసం ఇప్పటికే రూ.8లక్షల వరకు ఖర్చు**

**దాతల సాయం కోసం ఆర్జిస్తున్న నిరుపేద తల్లిదండ్రులు**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



ఆడుకునే వయసులో జన్యు లోపం (అంగవైకల్యం) తో బాధపడుతున్నాడు ఓ చిన్నారి.. ఆ చిన్నారిని చూసి రోధిస్తున్నారు తల్లిదండ్రులు.. అందరి పిల్లలలాగే ఆడుకోవాల్సిన కొడుకు మంచానికే



పరిమితమై, కదలలేని స్థితిలో కొడుకు పడుతున్న బాధను చూసి దుఃఖంతో తల్లిదండ్రులు రోదిస్తున్న ఘటన వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామానికి చెందిన భీమకాని వెంకటేష్, మోనిక దంపతుల రెండో కుమారుడు యశ్విన్ (6) పుట్టినప్పటి నుండి కాళ్ళు చేతులు పని చేయక కూర్చోలేని, నడవలేని పరిస్థితిలో ఉన్నాడు. అందరిలాగే తమ కొడుకు నడవాలని ఉద్దేశ్యంతో అప్పు చేసి ఉన్నదంతా అమ్మి రూ.5 లక్షలతో ఆసుపత్రిలో వైద్యం చేయించారు. మరింత వైద్యం కోసం మరో రూ.3 లక్షల వరకు ఖర్చవుతాయని వైద్యులు చెప్పడంతో.. దిక్కుతోచని స్థితిలో ఆ తల్లిదండ్రులు ఉన్నారు. డబ్బులు లేని పరిస్థితిలో దాతల సాయం కోసం అర్జిస్తూ, మానవతా దృక్పథంతో సహాయం చేయాలని వేడుకున్నారు. సాయం చేయాలనుకునే దాతలు 9951535509 ఈ నెంబర్ కి ఫోన్ పే చేయగలరని వేడుకున్నారు.

## ప్రజావాణి వినతులు సత్వరమే పరిష్కరించాలి

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి వినతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా స్కావెంజర్లు గత సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో మూత్రశాలలు, పరిశుభ్రత, చెట్ల పెంపకం తదితర పనులు చేయుటకు ఇందిరమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ఎంపిక చేయడం జరిగిందని గత అక్టోబర్ నుండి ఇప్పటి వరకు వేతనాలు అందించలేదని వెంటనే విడుదల చేయాలన్నారు. పెద్దవంగర గ్రామానికి చెందిన వారు గ్రామంలో ఒకే ఒక్క మీసేవా ఉండడంతో ప్రజలు దరకాస్తుల చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధనపు మీసేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బయ్యారం మండలం గౌరారం గ్రామానికి చెందిన వారు తమకు దళితబందులో మంజూరైన పౌల్ట్రీ నిర్మాణం పూర్తిచేశామని మిగిలిన డబ్బులు మంజూరు చేయాలని కోరారు. రెవెన్యూశాఖలో 31, హౌసింగ్8, పంచాయతీ 5, ఇతర శాఖలకు 30దరఖాస్తులు రాగా పరిష్కారం నిమిత్తం ఆయా శాఖలకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, డిఆర్డిఏ మధుసూదనరాజు, సిపిఓ సుబ్బారావు, డిసిఓ వెంకటేశ్వర్లు, ఆయా శాఖల అధికారులు దేశిరాం, నర్సింహస్వామి, నర్సింహమూర్తి, శ్రీమన్నారాయణ, హరిప్రసాద్, ధనమ్మ, డిడి గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, భీమ్లానాయక్, రజిత, సత్యనారాయణమూర్తి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో భూ వివాదాలు పరిష్కారం

**మహబూబాబాద్ జిల్లా**

**కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

దంతాలపల్లి మే 05 ప్రభాత వార్త

భూభారతి చట్టంతో భూ వివాదాలు శాశ్వత పరిష్కారం అవుతాయని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్దముప్పారం, ఆగపేట గ్రామాల్లో నిర్వహించిన భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్ పాల్గొని మాట్లాడుతూ.. ధరణి తో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలన్న కృత నిశ్చయంతో నిపుణులచే 17 రాష్ట్రంలో అధ్యయనం జరిపించిన మీద సామగ్రి అంశాలను పొందుపరుస్తూ రైతు ప్రయోజనాలే ధ్యేయంగా ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించారని తెలిపారు. ఈ చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ధరణి స్థానంలో కొత్తగా భూభారతి (భూమి హక్కుల చట్టం) తీసుకువచ్చిందన్నారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పులను సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, చేయడానికి ముందు భూముల సర్వే పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం అవుతాయని సూచించారు. వరసత్వంగా వచ్చిన భూములకు



ముటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, పాస్ పుస్తకాలలో భూమి పంట, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. తహసిల్దార్ చేసిన మ్యూటేషన్లపై లేదా జారీ చేసిన పాసు పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డిఓకు అప్పీలు చేసుకోవచ్చని ఆర్డిఓ ఇచ్చిన తీర్పుపై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్కు అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. కలెక్టర్ ఇచ్చిన తీర్పుపై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు కూడా అప్పీలు చేసుకోవచ్చన్నారు. అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ తరహా తోడ్పాటు దేశంలోనే మరెక్కడ లేదన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికార వికేంద్రీకరణ కు ప్రాధాన్యతనిస్తూ తహసిల్దార్, ఆర్డీవోలకు మ్యుటేషన్ చేసే అధికారాలను ప్రభుత్వం కల్పించిందన్నారు. భూముల కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగా పంపకాలకు సంబంధించి స్లాట్ బుక్ చేసుకొని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్తే, అసైన్డ్, పి ఓ టి, ప్రభుత్వ భూములు కావని నిర్ధారించుకున్న మీదట గడువులోపు రిజిస్ట్రేషన్ చేస్తారని తెలిపారు. వారసత్వ వీలునామా కింద కూడా మ్యుటేషన్, చేసే అధికారాలను తహసిల్దారులకు కల్పించారన్నారు. అయితే క్షేత్రస్థాయిలో సామాగ్రా విచారణ జరిపిన మీదట వారసత్వ వీలు నామ రిజిస్ట్రేషన్ చేస్తారని సూచించారు. భూ వివాదాల సత్వర పరిష్కారానికి భూభారతి ద్వారా ఇదివరకటి తరహాలో నే రెవెన్యూ కోర్టులను పునరుద్ధరించా రానీ తెలిపారు. భూములకు సంబంధించిన సామాగ్రా వివరాలు హద్దులతో పట్టా పాస్ బుక్కులకు మ్యాపులను జత చేస్తారన్నారు. లైసెన్స్ సర్వేయర్ తో సర్వే చేయించి సమర్పించే మ్యాపులను సర్వేయర్ పరిశీలించి, పట్టా పాస్ పుస్తకంలో నమోదు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే జటోత్ రామచంద్రనాయక్,ఆర్డీవో గణేష్, తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో వివేకం, ఎంపీ ఓ అప్సర్ పాషా , ఆర్ ఐ నజీముద్దీన్,తొర్రూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్టు నాయక్, పిఏసిఎస్ చైర్మన్ సంపేట రాము , నవీన్ రెడ్డి, హరికృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలులో సమన్వయంతో పనిచేయాలి

**- సమీక్షా సమావేశంలో**

**కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాల అమలులో అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులందరితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్షేత్రస్థాయిలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియలో భాగంగా ఆయా మండలాలను సందర్శించి, సర్వే పక్కాగాజరిగేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత మండల ప్రత్యేక అధికారులదని తెలిపారు.అలాగే ధాన్యం



కొనుగోళ్లలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో ఉన్నామన్నారు. ధాన్యం కొనుగోళ్లకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, రానున్న 15రోజులు ఎంతో కీలకమని, ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని, కొనుగోళ్ల ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఈ మేరకు కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ప్రతిరోజూ కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలని తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు, సహకారశాఖ అధికారులు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా కలెక్టరేట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఫ్లోర్ల వారీగా ఆయా శాఖల పరిధిలో నిత్యం పరిశుభ్రత పాటించాలన్నారు.అదే విధంగా ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున వేసవి కార్యాచరణ ప్రణాళికను పక్కాగా అమలు చేయాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్ లను సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని, శరీరం నిర్జలీకరణ (డీహైడ్రేషన్) కు గురికాకుండా నీరు అధికంగా సేవించాలని, వేసవి దృష్ట్యా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓ గోపిరాం, డీఆర్‌డీఓ వసంత, డీపీవో స్వరూప, డీఏఓ రామారావు నాయక్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**వరంగల్ జాయింట్**

**కలెక్టర్ సంధ్యారాణి.**

వరంగల్ కలెక్టరేట్ మే 5 ప్రభాతవార్త :

ప్రజావాణి లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరి విభిన్న సమస్యలను అధికారులు పరిష్కరించుటకు కృషి చేయాలని వరంగల్ జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు నిర్వహించి!!నప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి,!!ఆర్డీవో సత్యపాల్, డిఆర్డిఓ



కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, లు ప్రజల నుండి వివిధ సమస్యలపై ఫిర్యాదులు!! స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం!!136 దరఖాస్తులు !!రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని!! సంబంధి!!త అధికారులను ఆదేశించారు. అందులో రెవెన్యూ శాఖ సమస్యలపై 48, గృహ నిర్మాణ శాఖ హౌసింగ్ 43 దరఖాస్తులు, మిగతా శాఖలకు సంబంధించిన 45 దరకాస్తులు ఉన్నాయి. సంబంధిత శాఖ!!ల జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు!!పాల్గొన్నారు.

## పెద్దకోడపాక ఇందిరమ్మ గృహ నిర్మాణంలో అనర్హుల ఎంపిక

*శాయంపేట, మే 5, (ప్రభాతవార్త)*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదోడి సొంత ఇంటి కళ సహకారం చేయాలనే ఉద్దేశం తో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం మండలం లో పైలెట్ ప్రాజెక్టు పేరు తో ఒక గ్రామం లో ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం... మిగతా గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇండ్లు లేని పేదల ను గుర్తించి వారి జాబితా ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లకు పంపించాలానే ఆదేశాల జారీ చేయడం తో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజలతో సంబంధం లేకుండా గ్రామాలలో పెద్ద నాయకులు వారికి నచ్చిన వారి పేర్లు పంపించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తున్నారని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణం అనర్హుల ఎంపికపై హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇంట్లో కూర్చుండి అర్హులను ఇలా ఎంపిక చేస్తారని అన్నారు. అర్హుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీ సభ్యులా..? బాస్ లు అధికారులా..? అని ప్రశ్నించారు. ఇప్పటికైన గ్రామ సభలు ఏర్పాటు చేసి ఇండ్లు లేని పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని సురేష్ డిమాండ్ చేశారు. ఇల్లు లేని లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించకపోతే బిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సురేష్ తోపాటు బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగం సుమన్ ఉన్నారు.

## శాయంపేట లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుక.

*శాయంపేట, మే 5, (ప్రభాతవార్త)*

శాయంపేట మండల కేంద్రంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జన్మదినం ను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు మండలంలోని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వంగల నారాయణరెడ్డి లక్ష్మారెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ దాసి శ్రావణ్ కుమార్, మండల యూత్ అధ్యక్షులు మారేపల్లి మోహన్, గ్రామ శాఖ అధ్యక్షులు గాదె రాజేందర్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, పసుల ప్రవీణ్, వలపదాస్ చంద్రమోళి, బొమ్మకంటి సాంబయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి నందం, గడిపే విజయ్, ధైనంపల్లి సుమన్, పోతు రమణారెడ్డి, రంగు మహేందర్, కొమ్ముల రాకేష్, కరుణ్ బాబు, దేవయ్య, సంతోష్, కర్ణాకర్ పాల్గొన్నారు.

## హసన్ పర్తి లో రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవంహాజరైన మాజీ ఎమ్మెల్యే ఆరూరి

*.హసన్ పర్తి, మే 5, ప్రభాతవార్త.*

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి మండల కేంద్రంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా గౌడ కులస్తులు సోమవారం పెద్ద ఎత్తున కళ్యాణోత్సవం నిర్వహించారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో మంగళవారం అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించడం, బుధవారం కులస్తులంతా తమ తమ ముక్కులను చెల్లిస్తూ, బలి కార్యక్రమాలను చేపట్టడంతో ఉత్సవాలు ముగిసినట్లుగా భావిస్తారు. సోమవారం జరిగిన కళ్యాణోత్సవ ంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హాజరై రేణుక ఎల్లమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట స్థానిక భాజపా నాయకులు స్థానిక కార్పొరేటర్ శివకుమార్, మేకల హరిశంకర్, మట్టెడ సుమన్, కుంభాకర్ సాయి, యాదవ్, పిట్టల కుమారస్వామి, రాజేందర్, చకిలం రాజేశ్వరరావు, దాది మధు, దాసరి రాజు, శీలం పృథ్వీరాజ్, గౌడ సంఘం ప్రతినిధులు వల్లాల రాజేందర్, వల్లాల గణేష్, జనగాని సంపత్, మడ్డి శ్రీనివాస్, బొనగాని రఘు, వల్లాల గంగాధర్, జగన్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## కేజీబీవీ కమలాపూర్ లో వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం మే 5 :*



కేజీబీవీ కమలాపురం, హనుమకొండ జిల్లాలో రెసిడెన్షియల్ మోడ్ లో వేసవి శిక్షణా శిబిరాన్ని జిల్లా విద్యాశాఖాధికారి ఈ రోజు ప్రారంభించారు. ఈ శిబిరంలో 2 డాన్సింగ్, సింగింగ్, డ్రాయింగ్, పెయింటింగ్, యోగ, ఇండోర్ గేమ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, కాలిగ్రఫీ, ఆర్ట్ మరియు క్రాఫ్ట్ లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. మొదటి రోజు 73 మంది పిల్లలు ఈ శిబిరం లో చేరినారు పిల్లలను ఉద్దేశించి జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ, పిల్లలంతా వేసవి శిభిరానికి స్వచ్ఛందంగా రావడం వారి క్రమశిక్షణను, కళల పట్ల ఉన్న ఆసక్తిని చూపుతుందన్నారు పిల్లలంతా వారిలో నిగూఢంగా ఉన్నటువంటి కళల పట్ల ఉన్న ఆసక్తిని వెలికితీసి ఏదైన ఒక కళ ఎంచుకుని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ సునీత, ఎం ఈ ఓ శ్రీధర్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్, కోఆర్డినేటర్ మరియు స్పెషల్ ఆఫీసర్ అర్చన మరియు ఇతర కేజీబీవీ సిబ్బంది మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## డిమాండ్లు పరిష్కరించుకుంటే సమ్మె తప్పదు

*మే 5, ప్రభాతవార్త హనుమకొండ టౌన్*

:మా డిమాండ్లను పరిష్కరించకుంటే ఏడో తారీఖు ఉదయం నుండి సమ్మెలోకి వెళ్తామని... వరంగల్ జేఏసీ నాయకులు ఎం. శ్రీనివాస్, సి.హెచ్. యాకస్వామి, జీ.ఎస్. పాని, బట్టు స్వామి, యు. ఆర్. కృష్ణ, తిరుపతి ఒక ప్రకటనలో తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలైన ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం, యూనియన్లను పునరుద్ధించటం, సంపూర్ణ ఉద్యోగ భద్రత, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీకి కేటాయించడం, 2021 వేతన సవరణ తదితర 21 డిమాండ్లపై రాష్ట్ర జేఏసీతో రాష్ట్ర ప్రభుత్వం చర్చించి... హామీలు నెరవేర్చి సమ్మె కాకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి మరియు యాజమాన్యానికి వుందని అన్నారు. కార్మిక ద్రోహి అశ్వత్థామ రెడ్డి.. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దగ్గరికి వెళ్లి ఏం మాట్లాడాడో తెలియదు... మేము సమ్మెలోకి వెళ్లట్లేదని ప్రకటన ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.... అశ్వద్ధామ రెడ్డి మాటలను, కార్మికులు ఎవరు నమ్మరని... ఏడు నెలలుగా ఏడు యూనియన్లు జేఏసీగా ఏర్పడి అంచలంచెలుగా కార్యక్రమాలు చేసి... సమ్మె నోటీస్ ఇచ్చి... సమ్మెకు వెళ్తున్న తరుణంలో... అశ్వద్ధామ రెడ్డి ఇలా చేయడం దారుణం అన్నారు.... సోమవారం మధ్యాహ్నం బస్సు భవన్ హైదరాబాద్ వద్ద జరిగిన సిద్ధం సిద్ధం సమ్మెకు సిద్ధం కవాతులో వరంగల్ రీజియన్ నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నామని జేఏసీ నాయకులు ఎం. శ్రీనివాస్ తెలియజేసినారు.

## ప్రభుత్వ ఉద్యోగి పై పిడిఎఫ్ విలేఖరి దాడి

*హసన్ పర్తి, మే 5, ప్రభాతవార్త.*

హసన్ పర్తి మండలంలోని అనంతసాగర్ గ్రామ శివారులో అక్రమ మొరం దందా జరుగుతున్నట్లు పై అధికారుల ఆదేశాల మేరకు స్థల పరిశీలనకు వెళ్లిన గడ్డం భద్రయ్య అనే ప్రభుత్వ ఉద్యోగిపై అనంతసాగర్ గ్రామానికి చెందిన రామంచ మధుకర్ ( పిడిఎఫ్ విలేఖరి )అనే వ్యక్తి దాడి చేసి విచక్షణ రహితంగా కొట్టినట్లు భద్రయ్య సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం. ఎస్ ఆర్ ఎస్ పి లోని ఇరిగేషన్ విభాగంలో లష్కర్ గా విధులు నిర్వహిస్తున్న గడ్డం భద్రయ్య పై అధికారుల ( డి ఈ) ఆదేశాల మేరకు అక్రమంగా కెనాల్ పరిధిలోని భూమిలో మొరం దంద నిర్వహిస్తున్నారని, ఆ ప్రదేశాలను గుర్తించి అధికారులకు సమాచారం ఇవ్వాలని అధికారులు తెలపడంతో ఆదివారం ఆ ప్రదేశాలను పరిశీలించి అక్కడ ఎలాంటి వాహనాల రాకపోకలు ఆనవాళ్లు కనిపించడం లేదని, ఉన్నత అధికారులకు సమాచారం ఇచ్చి, తిరిగి కార్యాలయానికి వస్తున్న క్రమంలో రామంచ మధుకర్ తన కారులో తనను వెంబడించి నానా బూతులు తిడుతూ, కాలుతో తన్నుతూ దాడికి పాల్పడినాడని భద్రయ్య తెలిపాడు. ఇట్టి విషయాలను పై అధికారులకు తెలుపగా వారి సూచన మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో సోమవారం ఫిర్యాదు చేయడం జరిగిందని, తనకు రామంచ మధుకర్ నుంచి ప్రమాదం పొంచి ఉందని తనను రక్షి ంచి, మధుకర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆయన వేడుకుంటున్నాడు. భద్రాయ పై జరిగిన దాడిని ఉన్నతాధికారుల ఖండిస్తూ దాడి చేసిన వ్యక్తిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిని కోరారు. దీనిపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్ లకు ఐదు రోజుల శిక్షణ ప్రారంభం

*ప్రభాతవార్త హనుమకొండ ( విద్యా విభాగం) మే 5 :*

తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఈ వేసవి సెలవులలో అన్ని స్థాయిల్లో ఉపాధ్యాయులకు శిక్షణ ఏర్పాట్లు చేసినట్లుగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి వాసంతి తెలియజేశారు. కాజీపేట ఫాతిమా నగర్ బాలవికాస యందు జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్స్ కు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ గణితము మరియు సాంఘిక శాస్త్రములలో రాష్ట్రస్థాయి శిక్షణకార్యక్రమాలు కాజీపేటలో ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమని తెలియజేశారు. ఐదు రోజులు జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో చర్చించిన విషయాలను మీరందరూ జిల్లాస్థాయిలో జరిగే జిల్లా రిసోర్స్ పర్సన్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహించుటకు ఉపయోగపడుతుంది కాబట్టి యాక్టివ్ పార్టిసిపేషన్ తోటి ఈ శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అభ్యసన ఫలితాలు సాధించుటకు అదేవిధంగా ఎఫెక్టివ్ క్లాస్ రూమ్ ట్రాన్సాక్షన్ కోసం ఉన్నత పాఠశాలలకు సరఫరా చేసిన ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులను బోధనలో విరివిగా ఉపయోగించాలని, అదేవిధంగా బోధనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను సమ్మిళితం చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి జిల్లాకు నలుగురు చొప్పున మొత్తం గణితం మరియు సాంఘిక శాస్త్రంలో 139 మంది చొప్పున డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్ పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ గణపతి శర్మ, ఎల్లయ్య, స్టేట్ రిసోర్స్ పర్సన్స్ బండారి రమేష్ , కందాల రామయ్య, సారంగపాణి లతో పాటు హనుమకొండ జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ ఏ శ్రీనివాస్, కాజీపేట మండల విద్యాశాఖ అధికారి బండారి మనోజ్ కుమార్, సిఆర్పిలు ఇతరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*పరకాల మే 5 (ప్రభాత వార్త)*

పరకాల నియోజకవర్గం లోని గీసుగొండ మండలం మొగిలిచెర్ల శివారులో ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదంలో కాలిపోయిన మొక్కజొన్న చేలు, ధాన్యాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడి ఓదార్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..ప్రమాదవశాత్తూ జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో ఆరుగురి రైతులకు చెందిన మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతయ్యాయి. సుమారు 40 ఎకరాలకు మంటలు విస్తరించి రూ. 20లక్షల విలువచేసే పంట బూడిద అయిందన్నారు. ఆరుగాలం కష్టం చేస్తే చేతికి వచ్చిన పంట కళ్ళముందే బుగ్గిపాలవుతే ఆ రైతు పరిస్థితి ఎలా ఉంటుందో ఈ ప్రభుత్వం ఆలోచించాలన్నారు. ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు చేస్తే నేడు రైతులకు ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని, ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు. రైతు పండించిన పంట చివరి గింజ వరకు కొనుగోలు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కల్లువతెరిచి అగ్నిప్రమాదంలో కాలిపోయిన మొక్కజొన్న పంటలు వివరాలు సేకరించి ఆ రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్లానూ ఇక్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ తెలంగాణ డీఈఈ సెట్ 2025 షెడ్యూల్ విడుదు

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం మే 5*

:కన్వీనర్, డీఈఈ సెట్ 2025 మరియు సంచాలకులు ఎస్.సి ఇ ఆర్ టి, వారి ఆదేశానుసారము 2025 2027 బ్యాచి సంబంధించి డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డి.ఎల్.ఇడి), డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ (డి.పి.ఎస్ ఇ) ప్రభుత్వ, ప్రైవేట్, అనఎయిడెడ్ ఎలిమెంటరీ టీజర్ ఎడ్యుకేషన్ ( మైనారిటీ వారి మైనారిటీ సంస్థలలో) ప్రవేశాలకు సంబంధించి షెడ్యూల్ విడుదలైనట్లు ప్రిన్సిపాల్, ప్రభుత్వడైట్, వరంగల్ యండి. అబ్దుల్ హై ఒక ప్రకటనలో తెలిపారు. 2432025 నుండి 15.5.2025 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవచ్చని, దీనికి సంబంధించి ఎడిట్ ఆప్షన్ ఈ నెల17,18 తేదీలలో తీసుకోవచ్చని వారు పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదిన హాల్ టికెట్లు జారీ చేయబడతాయని తెలిపారు. ఈ నెల 25వ తేదిన ప్రవేశ పరీక్ష పూర్తిగా ఆన్ లైన్లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సి బి టి ) పద్ధతిన జరుగుతుంది. ఫలితాలు 5. 6. 2025 న ప్రకటిస్తారని అర్హులైన అభ్యర్థుల సర్టిఫికట్ల పరిశీలన తేదీ : 762025 నుండి 11.6.2025 వరకు జరుగుతుందనిఅనంతరం, అర్హులైన అభ్యర్థులందరూ తేది: 13.6.2025 నుండి 16.62025 వరకు" వెబ్ ఆప్షన్లు" ఇచ్చుకో వచ్చువని, మెరిట్ ప్రాతిపదికన సంబంధిత కళాశాలల కేటాయింపులు తేదీ : 20.6.225 జరుగుతాయని, ఎంపికైన అభ్యర్థులు తేది 24.62025 వరకు ఫీజులు చెల్లించాలని, 1.7.2025 నుండి తరగతులు ప్రారంభించ బడతాయని, ఇట్టి అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ అబ్దుల్ హై సూచించారు.